తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక

# జనంసాక్షి

www.janamsakshi.org

ఖమ్మం - నల్లగొండ

భద్రాద్రి కొత్తగూడెం సూర్యాపేట యాద్రాద్రి భువనగిరి

శనివారం 27 జూన్ 2026

పేజీలు : 8

Follow :


# రోడ్డు గుంతలు పూడ్చివేత

**హాలియా, జూన్ 26 జనంసాక్షి:** హాలియా మున్సిపాలిటీ పరిధిలో జాతీయ రహదారి-167పై దేవరకొండ నుంచి మిర్యాలగూడ వైపు వెళ్లే మార్గంలో ఏర్పడిన గుంతల కారణంగా తరచూ రోడ్డు ప్రమాదాలు చోటుచేసు కుంటున్నాయి. ఈ ప్రమాదాల్లో పలువురు గాయపడిన ఘటనలు నమోదయ్యాయి. ఈ సమస్యను నాగార్జునసాగర్ నియోజకవర్గ శాసనసభ్యుడు కుందూరు జయవీర్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లగా.. సంబంధిత జాతీయ రహదారి అధికారులతో మాట్లాడి రహదారిపై ఉన్న గుంతలను వెంటనే పూడ్చివేయాలని ఆదేశించారు. శాసనసభ్యుడి ఆదేశాల మేరకు హాలియా మున్సిపల్ చైర్మన్ చింతల చంద్రారెడ్డి సంబంధిత అధికారులతో సమన్వయం చేసి రహదారిపై ఉన్న గుంతలను పూడ్చివేయించారు. దీంతో వాహనదారులు, స్థానిక ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.



# ఎడ్లబండిని ఢీకొన్న స్విఫ్ట్ కారు.. రైతు మృతి







**మర్రిగూడ, జూన్ 26 (జనంసాక్షి):** మర్రిగూడ మండలంలోని లెంకలపల్లి గ్రామ శివారులో గురువారం సాయంత్రం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ రైతు మృతి చెందగా, మరో వ్యక్తికి గాయాలయ్యాయి. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. లెంకలపల్లి గ్రామానికి చెందిన మద్ది మల్లేష్ (45), తండ్రి కృష్ణయ్య, తన వ్యవసాయ పనులు ముగించుకుని ఎడ్లబండిపై గ్రామానికి తిరిగి వెళ్తున్నాడు. అతనితో పాటు కూలీ పనికి వచ్చిన చాపల పవన్ కూడా ఎడ్లబండిపై ఉన్నాడు. ఈ క్రమంలో గురువారం సాయంత్రం సుమారు 7.20 గంటల సమయంలో లెంకలపల్లి గ్రామ శివారులోని పెద్దమ్మ దేవాలయం సమీపానికి చేరుకోగానే, మర్రిగూడ నుంచి చండూరు వైపు వెళ్తున్న టీఎస్ 05 ఈఖే 8576 నంబర్ గల స్విఫ్ట్ కారు వెనుక నుంచి వచ్చి ఎడ్లబండిని ఢీకొట్టింది. కారు డ్రైవర్ భీమనపల్లి యాదగిరి వాహనాన్ని అతివేగంగా, నిర్లక్ష్యంగా నడపడం వల్లే ప్రమాదం జరిగినట్లు పోలీసులు తెలిపారు.

ఈ ప్రమాదంలో ఎడ్లబండిని లాగుతున్న ఒక ఎద్దు అక్కడికక్కడే మృతి చెందింది. అలాగే ఎడ్లబండిపై ఉన్న మద్ది మల్లేష్, చాపల పవన్ తీవ్రంగా గాయపడ్డారు. గాయపడిన వారిని చికిత్స నిమిత్తం నల్లగొండ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా, మద్ది మల్లేష్ అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. చాపల పవన్ చికిత్స పొందుతున్నట్లు సమాచారం.

మృతుడి కుమారుడు మద్ది శరత్ కుమార్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. గ్రామంలో ఈ ఘటన విషాదాన్ని నింపింది. మల్లేష్ మృతితో కుటుంబ సభ్యులు, బంధువులు కన్నీరుమున్నీరయ్యారు.

# జర్నలిస్టుల సంక్షేమమే మా ప్రభుత్వ లక్ష్యం : ఎమ్మెల్యే పాయం

○జర్నలిస్టుల సమస్యలపై పోరాటం చేస్తాం. టియుడబ్ల్యూజే (ఐజేయు)

○జిల్లా అధ్యక్షులు జాగు వెంకటరత్నం

○అర్హులైన జర్నలిస్టులందరికీ ఇందిరమ్మ ఇండ్లు

**మణుగూరు జూన్ 26 (జనంసాక్షి):** జర్నలిస్టుల సంక్షేమమే మా ప్రభుత్వ లక్ష్యమని పినపాక నియోజకవర్గ ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అన్నారు. శుక్రవారం మణుగూరు మండలంలోని డి వి పంక్షన్ హాల్ లో నిర్వహించిన తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ టీయూడబ్ల్యూజే (ఐజేయు) పినపాక నియోజకవర్గ స్థాయి సమావేశానికి ముఖ్య అతిథిగా పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు హాజరై మాట్లాడారు. ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా నిలిచే జర్నలిజం ప్రజాస్వామ్య వ్యవస్థలో నాల్గోవ స్తంభంగా అభివర్ణించారు. అర్హత కలిగిన జర్నలిస్టులందరికీ ఇందిరమ్మ ఇండ్లు అందించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. అలాగే గతం లో జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు ఇచ్చిన ఘనత తమదేనని గుర్తు చేశారు. అలాగే ప్రస్తుతం అర్హత కలిగిన జర్నలిస్టులకు స్థలాలు ఇచ్చేందుకు నియోజకవర్గంలోని తహశీల్దార్లకు నివేదికలు పంపించామని తెలిపారు. జర్నలిస్టులు సమాజానికి సేవ చేస్తున్నారని, వారి సంక్షేమం కోసం ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారిస్తోందని తెలిపారు. జర్నలిస్టుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. అర్హత కల్గిన జర్నలిస్టులకు ప్రభుత్వం అందించే అక్రిడేషన్ కార్డులు రాకుంటే తమ దృష్టికి తీసుకువస్తే సంబంధించిన అధికారులతో మాట్లాడతానని తెలిపారు. అనంతరం ఐజేయు యూనియన్ నాయకులు ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లుకు పుష్పగుచ్చాలు అందించి శాలువాతో ఘనంగా సత్కరించారు.

జిల్లా అధ్యక్షులు జాగు వెంకటరత్నం మాట్లాడుతూ జర్నలిస్టుల సమస్యలు తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ టియుడబ్ల్యూజే (ఐజేయు) పరిష్కారం అయ్యేందుకు కృషి చేస్తుందని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు జాగు వెంకటరత్నం అన్నారు. ముందుగా మణుగూరు, అశ్వాపురం మండలాలకు సంబంధించిన సీనియర్ జర్నలిస్టుల మృతికి మౌనం పాటిస్తూ ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలపై టియుడబ్ల్యూజే ఐజేయు నిరంతరం పోరాడు తుందన్నారు. అర్హులైన ప్రతి జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు, ఇందిరమ్మ ఇండ్లు, హెల్త్ కార్డులు, ప్రమాద బీమా వంటి సదుపాయాలు, అన్ని విధాలుగా అర్హతలు ఉండి కూడా అక్రిడేషన్ రాని వారికి అక్రిడేషన్ వచ్చేలా చూస్తామన్నారు. ముఖ్యంగా యూనియన్ తరపున ఇన్సూరెన్స్ భీమా ఏర్పాటు చేస్తామన్నారు. అంతేకాకుండా ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా తన వంతు కృషి చేస్తానన్నారు. యూనియన్ బలోపేతం తోనే సమస్యల పరిష్కారం సాధ్యమని ఐకమత్యంగా ఉన్నప్పుడే జర్నలిస్టులు హక్కులు సాధించుకోవచ్చని తెలిపారు.

**జాతీయ కౌన్సిల్ సభ్యులు బివి రమణారెడ్డి మాట్లాడుతూ..**

రాష్ట్రంలోనే టియుడబ్ల్యూజే (ఐజేయు) అతి పెద్ద






యూనియన్ అని జాతీయ కౌన్సిల్ సభ్యులు బివి రమణారెడ్డి ఉద్ఘటించారు. జర్నలిస్టుల కోసం నిరంతరం పోరాటాలు చేసి తమ హక్కులు సాధించుకున్నట్లు గుర్తు చేశారు. చిన్న పెద్ద పత్రికల తారతమ్యం లేకుండా అందరితో మమేకమై కలం కార్మికుల అభివృద్ధికి దోహదపడి, సమస్యలను పరిష్కరించామని తెలియజేశారు. అనంతరం పినపాక నియోజకవర్గ అధ్యక్ష ఉపాధ్యక్ష కార్యదర్శులు ఎన్నుకున్నారు. ఈ నియోజకవర్గ స్థాయి సమావేశంలో టియుడబ్ల్యూజే ఐజేయు నాయకులు, అన్ని మండలాల జర్నలిస్టులు పాల్గొన్నారు.

## ఖమ్మం జిల్లాకు బీజేపీ ఓబీసీ మోర్చా పగ్గాలు

### జిల్లా అధ్యక్షుడిగా రేఖ సత్యనారాయణ యాదవ్ నియామకం



**ఖమ్మం, (జనంసాక్షి) :** భారతీయ జనతా పార్టీ ఓబీసీ మోర్చా ఖమ్మం జిల్లా అధ్యక్షుడిగా రేఖ సత్య నారాయణ యాదవ్ నియమితులయ్యారు. ఈ మేరకు పార్టీ ఓబీసీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు గంధమల్ల ఆనంద్ గౌడ్ నియామక పత్రాన్ని అందజేశారు. రేఖ సత్యనారాయణ యాదవ్ నియామకంతో ఖమ్మం జిల్లాలో పార్టీకి మరింత బలమైన నాయకత్వం లభించిందని పార్టీ శ్రేణులు పేర్కొన్నాయి. ఈ సందర్భంగా రేఖ సత్య నారాయణ యాదవ్ మాట్లాడుతూ జిల్లాలో వెనుకబడిన వర్గాలైన ఓబీసీలను సంఘటితం చేసి, వారి సమస్యలను గుర్తించి పరిష్కార దిశగా కృషి చేస్తానని తెలిపారు. కేంద్ర, రాష్ట్ర స్థాయిలో భారతీయ జనతా పార్టీ అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంతో పాటు, ఓబీసీ వర్గాలను పార్టీ సిద్ధాంతాలకు చేరువ చేసేలా కార్యాచరణ రూపొందిస్తానన్నారు. ఖమ్మం జిల్లాలో పార్టీ బలోపేతానికి ప్రతి మండలం, గ్రామ స్థాయిలో కార్యకర్తలతో సమన్వయం చేసుకుంటూ ముందుకు సాగుతానని స్పష్టం చేశారు. పార్టీ తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకునేందుకు అహర్నిశలు శ్రమిస్తానని, ఓబీసీ మోర్చాను జిల్లాలో మరింత పటిష్ఠంగా తీర్చిదిద్దడమే తన ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. కార్యకర్తల సహకారంతో పార్టీ అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు. ఈ పదవి రావడానికి సహకరించిన ఖమ్మం జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు, బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు రాంచందర్, ఓబీసీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు గంధమల్ల ఆనంద్ గౌడ్, జాతీయ నాయకులు పొంగులేటి సుధాకర్ రెడ్డి, జక్కుల రాజు యాదవ్, అలాగే భాను ప్రకాష్లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. రేఖ సత్యనారాయణ యాదవ్ నియామకంపై పార్టీ నాయకులు, కార్యకర్తలు హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపారు. ఈ నియామకం ఖమ్మం జిల్లాలో పార్టీ విస్తరణకు, ముఖ్యంగా ఓబీసీ వర్గాల్లో బీజేపీ ప్రభావాన్ని మరింత పెంచేందుకు దోహదపడుతుందని ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

## సర్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి: తహసిల్దార్

**తుర్కపల్లి, జూన్ 26( జనంసాక్షి)** తుర్కపల్లి మండలంలో నిర్వహిస్తున్న సర్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తహసిల్దార్ రవికుమార్ అన్నారు. శుక్రవారం గంధమల్ల ,కొండాపురం గ్రామంలో బిఎల్ఓలు నిర్వహిస్తున్న సర్ కార్యక్రమాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా గ్రామంలో నిర్వహిస్తున్న సర్ కార్యక్రమానికి బిఎల్ఓలకు ప్రజలు సహకరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు బొత్త రాములు ,శివరాత్రి లావణ్య జహంగీర్, ఆర్ ఐ మల్లికార్జున్, జూనియర్ అసిస్టెంట్ కరుణాకర్ , పాల్గొన్నారు.





## ఎస్సీ బాలుర వసతి గృహాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన ఏఎస్డబ్ల్యూఓ హనుమంతరావు

**చండ్రుగొండ, జూన్ 26 (జనం సాక్షి):** మండల కేంద్రంలోని ఎస్సీ బాలుర వసతి గృహాన్ని ఏఎస్డబ్ల్యూఓ హనుమంతరావు శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా హాస్టల్లో నిర్వహిస్తున్న రికార్డులను పరిశీలించి విద్యార్థులకు అందుతున్న సౌకర్యాలపై వివరాలు తెలుసుకున్నారు. ప్రభుత్వం ఎస్సీ వసతి గృహాల్లో విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు మెరుగైన వసతి, పోషకాహార సదుపాయాలను కల్పిస్తోందని హనుమంతరావు తెలిపారు. విద్యార్థులకు ఉచితంగా నోట్బుక్స్, స్కూల్ బ్యాగులు, దుప్పట్లు, చలి కోట్లు, చెప్పులు, షూస్ తదితర వస్తువులు అందజేస్తున్నట్లు చెప్పారు. ఉదయం టిఫిన్, సాయంత్రం స్నాక్స్, రాత్రి మెనూ ప్రకారం భోజనం అందిస్తున్నామని పేర్కొన్నారు.మండల పరిధిలోని అర్హులైన విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని చదువుల్లో రాణించాలని సూచించారు. హాస్టల్లో విద్యార్థుల సంఖ్యను పెంచేందుకు గ్రామాల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించి, మరింత మంది విద్యార్థులను వసతి గృహంలో చేరేలా ప్రోత్సహించాలని సిబ్బందికి సూచించారు. ఈ తనిఖీలో హాస్టల్ సిబ్బంది పాల్గొన్నారు.



## హుజూర్నగర్ లో యాంటీ డ్రగ్ అవగాహన ర్యాలీ ప్రతిజ్ఞ

### పట్టణ సర్కిల్ ఇన్స్పెక్టర్ : జి.చరమందరాజు

**హుజూర్ నగర్ జూన్ 26 (జనంసాక్షి):** మత్తు పదార్థాల నిర్మూలనపై ప్రజల్లో చైతన్యం తెచ్చేందుకు పోలీస్ శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం పట్టణంలో భారీ అవగాహన కార్యక్రమం, నిర్వహించారు. మాదకద్రవ్యాల వ్యతిరేక అవగాహన కార్యక్రమంలో భాగంగా హుజూర్నగర్ పట్టణంలోని పొట్టి శ్రీరాములు సెంటర్ నుండి శాంతి స్థూపం వరకు భారీ అవగాహన ర్యాలీని చేపట్టారు. ఈ ర్యాలీ అనంతరం మాదకద్రవ్యాలకు వ్యతిరేకంగా ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా సమాజాన్ని పట్టి పీడిస్తున్న మత్తు పదార్థాల మహమ్మారిని అంతమొందించేందుకు, డ్రగ్స్కు దూరంగా ఉంటామని ప్రతి ఒక్కరితో యాంటీ డ్రగ్స్ ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా పోలీస్ అధికారులు మాట్లాడుతూ యువత తమ జీవితాలను నాశనం చేసే మత్తు పదార్థాల బారిన పడకుండా జాగ్రత్త వహించాలని పిలుపునిచ్చారు. డ్రగ్స్ రహిత సమాజ స్థాపన కోసం ప్రతి పౌరుడు పోలీసులకు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పట్టణ ఎస్ఐ చలికంటి నరేష్ , పోలీస్ సిబ్బంది, స్థానిక ప్రజలు, యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేశారు.

## ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి త్వరలో చర్యలు

### పెండింగ్ అంశాలపై టీజీవో రాష్ట్ర కార్యవర్గంలో చర్చ

**ఖమ్మం, (జనంసాక్షి) :** ల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం త్వరలో చర్యలు చేపట్టాలని తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో కోరారు. ఫ్యూచర్ సిటీ కర్తల్లో రాష్ట్ర అధ్యక్షుడు ఏలూరి శ్రీనివాసరావు అధ్యక్షతన శుక్రవారం సమావేశం నిర్వహించారు. పెండింగ్లో ఉన్న వేతన సవరణ, ఐదు కరువు భత్యాలు వెంటనే విడుదల చేయాలని తీర్మానించారు. సాధారణ బదిలీలు, పదోన్నతులు, పదవీ విరమణలతో ఖాళీ అయిన జిల్లా శాఖలు, కేంద్ర సంఘ పదవులను భర్తీ చేయాలని నిర్ణయించారు. కేంద్ర సంఘ కార్యాలయ భవన నిర్మాణానికి హైదరాబాద్తో పాటు జిల్లాల్లో కేటాయించిన స్థలాలు, నిర్మాణ పురోగతిపై సమీక్షించారు. ఇంకా కార్యాలయ భవనాలు లేని జిల్లాల్లో వెంటనే ఏర్పాటు చర్యలు చేపట్టాలని సూచించారు. పెండింగ్ బిల్లులు, ఆరోగ్య కార్డులు, పింఛన్ విధాన సమస్యలపైనా చర్చించారు. ఈ సందర్భంగా ఖమ్మం జిల్లా కార్యదర్శి మోదుగు వేల్పాద్రి మాట్లాడుతూ ఉద్యోగులకు బీమా సదుపాయం కల్పించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. ఆరోగ్య కార్డులు త్వరలో అందేలా చర్యలు తీసుకోవాలని కోరారు. సమావేశంలో కొండపల్లి శేషు ప్రసాద్,




గంగవరపు నరేందర్, జాన్ పాటిల్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రపంచానికి ప్రమాదంగా సామ్రాజ్యవాదం

### ఈరోజు నుంచి మూడు రోజుల పాటు పార్టీ రాజకీయ శిక్షణా తరగతులు

**ఖమ్మం, జూన్ 26 (జనంసాక్షి):** ప్రపంచ ప్రజల శాంతి, ప్రజాస్వామ్యం, దేశాల సార్వభౌమత్వానికి సామ్రాజ్యవాద శక్తులే నేడు అతిపెద్ద ప్రమాదంగా మారాయని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు అన్నారు. ఖమ్మం నియోజకవర్గ కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించిన రాజకీయ శిక్షణ తరగతులను పార్టీ సీనియర్ నాయకులు వజేపేల్లి శ్రీనివాసరావు పార్టీ పతాకాన్ని ఆవిష్కరించి ప్రారంభించారు. ఖమ్మం మంచికంటి పంక్షన్ హాల్ లో ఈరోజు నుంచి మూడు రోజుల పాటు జరగబోయే రాజకీయ శిక్షణా తరగతులు శుక్రవారం ప్రారంభం అయ్యాయి. ఈ క్లాస్ లకు పార్టీ జిల్లా కమిటీ సభ్యులు ఎస్ నవీన్ రెడ్డి ప్రిన్సిపాల్ గా వ్యవహరించారు. ఫస్ట్ రోజు రాజకీయ శిక్షణా తరగతుల్లో నున్నా నాగేశ్వరరావు మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా పెట్టుబడిదారీ వ్యవస్థ తీవ్ర సంక్షోభాన్ని ఎదుర్కొంటోందని, దాని నుంచి బయటపడేందుకు అమెరికా నేతృత్వంలోని సామ్రాజ్యవాద దేశాలు యుద్ధాలు, ఆర్థిక ఆంక్షలు, ఇతర దేశాల అంతర్గత వ్యవహారాల్లో జోక్యాన్ని పెంచుతున్నాయని అన్నారు. ఈ పరిణామాలు ప్రపంచ శాంతికి తీవ్ర ముప్పుగా మారాయని పేర్కొన్నారు. భారతదేశంలో కేంద్ర ప్రభుత్వం కార్పొరేట్ అనుకూల విధానాలను అమలు చేస్తూ ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరిస్తోందని, కార్మిక చట్టాలను బలహీనపరుస్తోందని, వ్యవసాయ రంగాన్ని కార్పొరేట్ సంస్థలకు అప్పగించే చర్యలు చేపడుతోందని విమర్శించారు. దీనివల్ల కార్మికులు, రైతులు, వ్యవసాయ కార్మికులు, యువత, మహిళలపై ఆర్థిక భారం పెరుగుతోందన్నారు. ప్రజల అసలు సమస్యల నుంచి దృష్టి మళ్లించేందుకు మతోన్మాదం, కులవివక్ష, ద్వేష రాజకీయాలను ప్రోత్సహిస్తున్నారని, రాజ్యాంగ విలువలు, లౌకికవాదం, ప్రజాస్వామ్య హక్కులపై దాడులు పెరుగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ పరిస్థితుల్లో పార్టీ కార్యకర్తలు రాజకీయంగా, సైద్ధాంతికంగా మరింత చైతన్యవంతులు కావాలని పిలుపునిచ్చారు. జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బొంతు రాంబాబు మాట్లాడుతూ మార్క్సిజం?లెనినిజం సిద్ధాంతాల అధ్యయనం ప్రతి పార్టీ కార్యకర్తకు అవసరమన్నారు. అంతర్జాతీయ, జాతీయ, రాష్ట్ర రాజకీయ పరిణామాలను శాస్త్రీయ దృక్పథంతో విశ్లేషిస్తూ ప్రజా సమస్యలపై ఉద్యమాలను నిర్మించే సామర్థ్యాన్ని పెంపొందించుకోవాలని సూచించారు. పార్టీ నిర్మాణం, ప్రజా సంఘాల బలోపేతం, కార్మిక?రైతు ఐక్యత సాధనలో ప్రతి కార్యకర్త బాధ్యతాయుతంగా పనిచేయాలని కోరారు. కార్యక్రమంలో ఖమ్మం డివిజన్ కార్యదర్శి వై. విక్రమ్, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు యర్రా శ్రీనువాసరావు, జిల్లా కమిటీ సభ్యులు బండారు రమేష్, షేక్ మీరాసాహెబ్, ఎం.ఏ. జబ్బార్, దొంగల తిరుపతిరావు, మండల కార్యదర్శులు బత్తిని ఉపేందర్, బొడపట్ల సుదర్శన్, షేక్ నాగులు మీరా, నాయకులు పత్తిపాక నాగసులోచనతో పాటు ఖమ్మం నియోజకవర్గానికి చెందిన పార్టీ నాయకులు, మండల కమిటీ సభ్యులు, శాఖ కార్యదర్శులు పాల్గొన్నారు.





# తమ్మడపల్లిలో భూ వివాదాలకు కేంద్రబిందువుగా సర్వే నంబర్లు 80, 81

## గ్రామకంఠం భూమి ఎంత..? గృహ నిర్మాణ సంస్థ కొనుగోలు చేసిన భూమి ఎక్కడ..?

## 1986 గెజిట్ నోటిఫికేషన్‌పై స్పష్టత ఇవ్వని అధికారులు.. ప్రజల్లో పెరుగుతున్న అనుమానాలు

**మర్రిగూడ, జూన్ 26 (జనం సాక్షి):**
నల్లగొండ జిల్లా మర్రిగూడ మండలం తమ్మడపల్లి గ్రామంలోని సర్వే నంబర్లు 80, 81 ప్రస్తుతం భూ వివాదాలకు కేంద్రబిందువుగా మారాయి. గ్రామకంఠం భూములపై స్పష్టత లేకపోవడం, గతంలో ప్రభుత్వం కొనుగోలు చేసిన భూముల వివరాలు బహిర్గతం కాకపోవడం, తాజాగా హెచ్ఎండీఏ పరిధిలో వెంచర్లు వెలుస్తుండటంతో స్థానిక ప్రజల్లో అనేక అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

గ్రామంలో ప్రస్తుతం వందలాది ఇళ్లు, గృహ నిర్మాణాలు, పాత నివాస ప్రాంతాలు ఉన్నప్పటికీ, సర్వే నంబర్ 80లో అసలు గ్రామకంఠం భూమి ఎంత ఉందన్న దానిపై అధికార యంత్రాంగం ఇప్పటికీ స్పష్టత ఇవ్వలేదని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. రెవెన్యూ రికార్డులు, ఫీల్డ్ మ్యాపులు, భౌతిక పరిస్థితులు పరస్పరం పొంతన లేకపోవడం సమస్యను మరింత సంక్లిష్టంగా మార్చిందని వారు చెబుతున్నారు.




**1986 గెజిట్ నోటిఫికేషన్‌పై స్పష్టత ఎక్కడ..?**
స్థానికుల కథనం ప్రకారం, అప్పటి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం గృహ నిర్మాణ సంస్థ పేదలకు గృహాలు నిర్మించేందుకు తమ్మడపల్లి గ్రామంలోని సర్వే నంబర్లు 80, 81లో భూములను సేకరించినట్లు తెలుస్తోంది. ఇందుకు సంబంధించి 1986 జూన్ 27న ఆంధ్రప్రదేశ్ గెజిట్ నోటిఫికేషన్ జారీ అయినట్లు సమాచారం ఉంది. అనంతరం సుమారు 6 ఎకరాల 90 సెంట్ల భూమిని గృహ నిర్మాణ సంస్థ కొనుగోలు చేసినట్లు గ్రామస్తులు పేర్కొంటున్నారు.

అయితే, గెజిట్‌లో పేర్కొన్న భూమి విస్తీర్ణం ఎంత? ప్రస్తుతం ఆ భూమి ఎక్కడ ఉంది? గృహ నిర్మాణ సంస్థకు అప్పగించిన భూమి పేదలకు పంపిణీ చేశారా? లేదా ప్రభుత్వ ఆధీనంలోనే ఉందా? అనే అంశాలపై సంబంధిత శాఖలు ఇప్పటివరకు ప్రజలకు స్పష్టమైన సమాచారం ఇవ్వకపోవడం పలు అనుమానాలకు తావిస్తోంది.

**గ్రామకంఠం నిర్ధారణలో అధికారుల నిర్లక్ష్యమా..?**
సర్వే నంబర్లు 80, 81లో గ్రామకంఠం భూముల హద్దులను ఖరారు చేయకపోవడం, పాత రికార్డులను ప్రజల ముందుంచకపోవడం, భౌగోళిక సర్వేలు నిర్వహించకపోవడం వల్లే ప్రస్తుతం వివాదాలు తలెత్తుతున్నాయనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. గ్రామకంఠం, ప్రభుత్వ భూములు, ప్రైవేటు భూములపై సమగ్ర సర్వే నిర్వహించి పూర్తి వివరాలను వెల్లడించాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు.

హెచ్ఎండీఏ పరిధిలో వెంచర్లపై పెరుగుతున్న సందేహాలు
ఇటీవల మర్రిగూడ మండలం హెచ్ఎండీఏ పరిధిలోకి రావడంతో పలు ప్రాంతాల్లో రియల్ ఎస్టేట్ వెంచర్లు ఏర్పాటవుతున్నాయి. అయితే ఈ వెంచర్లకు సంబంధించి భూ యాజమాన్య పత్రాలు, లేఅవుట్ అనుమతులు, భూమి మార్పిడి అనుమతులు, సంబంధిత శాఖల ఆమోదాలు ఉన్నాయా లేదా అనే విషయాలపై ప్రజలకు సరైన సమాచారం అందడం లేదని తెలుస్తోంది.

ఒకవేళ గృహ నిర్మాణ సంస్థ కోసం సేకరించిన భూముల్లోనే ప్రైవేట్ వెంచర్లు ఏర్పాటు చేస్తున్నట్లయితే, వాటికి అనుమతులు ఎలా వచ్చాయన్న ప్రశ్న కూడా తలెత్తుతోంది. దీనిపై రెవెన్యూ, హెచ్ఎండీఏ అధికారులు సమగ్ర విచారణ చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

ఫిర్యాదు చేయాలంటే ఎక్కడ..?
అనుమానాస్పద వెంచర్లు, భూ అక్రమాలు, గ్రామకంఠం ఆక్రమణలకు సంబంధించి ప్రజలు ఎవరిని సంప్రదించాలో తెలియక అయోమయానికి గురవుతున్నారు. ఇటువంటి అంశాలపై మండల తహసీల్దార్, ఆర్డీవో, జిల్లా కలెక్టర్, హెచ్ఎండీఏ కమిషనర్, విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులకు ఫిర్యాదు చేయవచ్చని అధికారులు సూచిస్తున్నారు.

**సమగ్ర సర్వేతోనే వివాదాలకు ముగింపు**
తమ్మడపల్లి గ్రామంలోని సర్వే నంబర్లు 80, 81పై నెలకొన్న సందిగ్ధతకు తెరదించాలంటే రెవెన్యూ, సర్వే, గృహ నిర్మాణ శాఖలు సంయుక్తంగా సమగ్ర భూసర్వే నిర్వహించి, 1986 గెజిట్ నోటిఫికేషన్, పాత పహాణీలు, ఎఫ్ఎంబీ స్కెచ్‌లు, భూ సేకరణ రికార్డులు, గృహ నిర్మాణ సంస్థ కొనుగోలు వివరాలను ప్రజల ముందుంచాల్సిన అవసరం ఉందని గ్రామస్తులు అభిప్రాయపడుతున్నారు. పూర్తి స్థాయిలో వాస్తవాలను వెల్లడించినప్పుడే భూ వివాదాలకు శాశ్వత పరిష్కారం లభించే అవకాశం ఉందని వారు పేర్కొంటున్నారు.



## ప్రజాసేవలో మరిన్ని విజయాలు సాధించాలి

**సూర్యాపేట(జనంసాక్షి) :**
సూర్యాపేట పట్టణంలోని ఖమ్మం క్రాస్ రోడ్డులో గల డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు సాజిద్ ఖాన్ ఆధ్వర్యంలో మున్సిపల్ కౌన్సిలర్, ప్రముఖ వైద్యులు డాక్టర్ వూర రామ్మూర్తి యాదవ్ జన్మదిన వేడుకలను గురువారం రాత్రి ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరైన ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి డాక్టర్ రామ్మూర్తి యాదవ్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ప్రజాసేవలో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.ఈ వేడుకలలో మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కుమ్మరికుంట్ల వేణుగోపాల్, కౌన్సిలర్లు కొండపల్లి దిలీప్ రెడ్డి,చిలుముల సునీల్ రెడ్డి, మాజీ కౌన్సిలర్లు జ్యోతి కరుణాకర్, నిమ్మల వెంకన్న,నాయకులు ఫారూఖ్ ,సామ వెంకటరెడ్డి, ఖాసీం,కనుకు ప్రసాద్, రహీమ్, ఉమర్ తదితరులు పాల్గొన్నారు.



## సీఎం సభను విజయవంతం చేయాలి..

**కనగల్లు, జూన్ 26 (జనంసాక్షి)**
ఈనెల 28ననల్లగొండ ఎన్జీ కాలేజ్ మైదానంలో జరిగే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బహిరంగ సభను విజయవంతం చేయాలని మండల పార్టీ అధ్యక్షులు జి అనూప్ రెడ్డి పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. శుక్రవారం మండల కేంద్రంలో పార్టీ ముఖ్య కార్యకర్తలు సమన్వయ సమావేశం జరిగింది. సమావేశంలో ఆయన మాట్లాడుతూ గడపగడపకు నాయకులు వెళ్లి ప్రజల ప్రభుత్వ పథకాలను వివరించి సభకు అధిక సంఖ్యలో తరలివచ్చేలా కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్టీఏ జిల్లా సభ్యులు కే రాజిరెడ్డి, ఎక్స్ జెడ్పిటిసి నర్సింగ్ శ్రీనివాస్ గౌడ్, ధర్వేశిపురం ఆలయ చైర్మన్ చీదేటి వెంకటరెడ్డి,ఆత్మ చైర్మన్ గోలి జగాల్ రెడ్డి, ఎక్స్ చైర్మన్ జి బిక్షం యాదవ్, దేప వెంకట్ రెడ్డి, సర్పంచుల మండల ఫోరం అధ్యక్షులు ఓర్సు పెంటయ్య, ఎండి హఫీజ్దీన్, మాజీ సర్పంచులు, గ్రామ శాఖ అధ్యక్షులు, తదితరులు ఉన్నారు.



## ఘనంగా శంబాల వెంకటేష్ జన్మదిన వేడుకలు

**రామన్నపేట, జూన్ 26 (జనంసాక్షి):**
మండలంలోని కొత్తగూడెం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు శంబాల వెంకటేష్ జన్మదిన వేడుకలు మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల నాయకులు శాలువాతో సన్మానించి కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ నంద్యాల బిక్షం రెడ్డి,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పున్న జగన్మోహన్, టౌన్ ప్రెసిడెంట్ ఎండి జమీరుద్దీన్, గుత్తా నర్సిరెడ్డి, సాల్వేరు అశోక్, రామిని రమేష్, బొడ్డు సురేందర్ రావు, ఎండి అక్రమ్, పిట్ట వెంకటరెడ్డి, మోటే రమేష్, ఎండి ఇనాయత్, గొలుసుల ప్రసాద్, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## గుర్రంపోడు మండల కేంద్రంలో మాదకద్రవ్యాల వ్యతిరేక దినోత్సవ అవగాహన సదస్సు

**గుర్రంపోడు, జూన్ 26 (జనంసాక్షి)**
గుర్రంపోడు మండల కేంద్రంలోని స్థానిక ఆర్ ఎన్ బి బంగ్లాలో అంతర్జాతీయ మాదకద్రవ్యాల వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకొని శనివారం రోజున ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా స్థానిక ఎస్సై వెంకన్న హాజరయ్యారు.ఈ సందర్భంగా ఎస్సై వెంకన్న మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో మత్తుపదార్థాల వల్ల యువత తమ బంగారు భవిష్యత్తును ఎలా నాశనం చేసుకుంటున్నారో వివరించారు. మాదకద్రవ్యాల బారిన పడకుండా ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని, ముఖ్యంగా విద్యార్థులు, యువత వీటికి దూరంగా ఉంటూ ఉన్నత లక్ష్యాల వైపు అడుగులు వేయాలని పిలుపునిచ్చారు.గ్రామాల్లో మత్తుపదార్థాల విక్రయాలు లేదా వినియోగంపై ఎలాంటి సమాచారం ఉన్నా వెంటనే పోలీసు అధికారుల దృష్టికి తీసుకురావాలని, సమాచారం ఇచ్చిన వారి వివరాలు రహస్యంగా ఉంచుతామని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, మండల పరిధిలోని స్థానిక నాయకులు, యువత, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## వెంకటేష్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే వేముల

**రామన్నపేట, జూన్ 26 (జనంసాక్షి):**
రామన్నపేట మండలం కొత్తగూడెం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు శంబాల వెంకటేష్ జన్మదినం వేడుకలు నకిరేకల్ లోని ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ప్రభుత్వ విప్, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం ముఖ్య అతిథిగా పాల్గొని కేక్ కట్ చేసి శంబాల వెంకటేష్ కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో జీవించాలని ఆకాంక్షించారు.కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని వెంకటేష్ కు శుభాకాంక్షలు తెలిపారు.



# వినియోగదారుల మన్ననలు పొందాలి

## ఎంఎస్ ఐ కేర్ అండ్ ఆప్టికల్స్ ప్రారంభం



**సూర్యాపేట(జనంసాక్షి):** జిల్లా కేంద్రంలోని ఎంజీ రోడ్డులో గల తెలంగాణ తల్లి విగ్రహం సమీపంలో నూతనంగా ఏర్పాటు చేసిన ఎంఎస్ ఐ కేర్ అండ్ ఆప్టికల్స్ షాపును ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి, మున్సిపల్ చైర్ పర్సన్ మొరిశెట్టి నివేదిత లక్ష్మాది శుక్రవారం ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎంఎస్ ఐ కేర్ అండ్ ఆప్టికల్స్ నిర్వాహకులు లకావత్ మధు, భూక్యా సంపత్ కు శుభాకాంక్షలు తెలిపారు. వ్యాపారం విజయవంతంగా అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. ప్రజలకు నాణ్యమైన కంటి వైద్య సేవలు, అత్యుత్తమ కళ్ళద్దాలను అందించాలని అన్నారు. మనిషికి కళ్లు అత్యంత ప్రధానమని, కళ్లకు సంబంధించి అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. ఎంఎస్ ఐ కేర్ అండ్ ఆప్టికల్స్ సేవలను సూర్యాపేట పట్టణ, పరిసర ప్రాంతాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ ఎండీ షఫీఉల్లా, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు అంజద్ అలీ, కౌన్సిలర్లు గుణగంటి హేమ సతీష్, కొండపల్లి దిలీప్ రెడ్డి, దండు మైసమ్మ దేవస్థానం చైర్మన్ తంగెళ్ల కరుణాకర్ రెడ్డి, నాయకులు వల్దాస్ దేవేందర్, పడిదల రవి కుమార్, ఆలేటి మాణిక్యం, నిర్వాహకులు లకావత్ మధు, భూక్యా సంపత్, మొగడాల వినోద్, నాతాల క్రాంతి కుమార్, మనోజ్ తదితరులు పాల్గొన్నారు.






# యువత మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలి.. చదువు మీద దృష్టి పెట్టాలి..

## మిర్యాలగూడ రూరల్ సీఐ పి ఎన్ డి ప్రసాద్

**జనంసాక్షి, మిర్యాలగూడ :** యువత మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలి చదువు మీద దృష్టి పెట్టాలని మిర్యాలగూడ రూరల్ సీఐ పి ఎన్. డి ప్రసాద్ అన్నారు. శుక్రవారం నాడు అంతర్జాతీయ మాదక ద్రవ్యాల దుర్వినియోగం మరియు అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకుని మిర్యాలగూడ రూరల్ పోలీస్ స్టేషన్ ఆధ్వర్యంలో అవంతిపురం గ్రామంలోని తెలంగాణ గిరిజన సంక్షేమ రెసిడెన్షియల్ పాఠశాల (బాలికలు) నందు విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ డ్రగ్స్, గంజాయి వంటి మత్తు పదార్థాల వాడకం వల్ల శారీరక, మానసిక ఆరోగ్యంపై దుష్ప్రభావాలు కలుగుతాయని , కుటుంబాలు ఛిన్నాభిన్నం అవుతాయని అన్నారు. ఎన్డీపీఎస్ చట్టం ప్రకారం మాదక ద్రవ్యాల సేవనం, రవాణా, విక్రయం నేరమని, కఠిన శిక్షలు పడతాయని అవగాహన కల్పించారు. డ్రగ్స్ వద్దు జీవితం ముద్దు అనే నినాదాలతో విద్యార్థులతో గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. డ్రగ్ రహిత సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ బాధ్యత వహించాలని, అనుమానితుల సమాచారాన్ని వెంటనే పోలీసులకు తెలియజేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మిర్యాలగూడ రూరల్ ఎస్ ఐ ఎం. లక్ష్మయ్య, పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.





# వినియోగదారుల మన్ననలు పొందేలా ఉత్తమ సేవలు

**సూర్యాపేట (జనంసాక్షి):** వినియోగదారుల మన్ననలు పొందేలా ఉత్తమ సేవలు అందిస్తామని శ్రీ గంగా గ్యాస్ అండ్ హోమ్ అప్లయన్సెస్ నిర్వాహకులు పి. శ్రీనునాయక్ తెలిపారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని సంధ్య ఆసుపత్రి ప్రక్కన నుండి కొత్త బస్టాండ్ ఎదురుగా మార్చిన తమ శ్రీగంగా గ్యాస్ అండ్ హోమ్ అప్లయన్సెస్ షాపును శుక్రవారం ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ వద్ద బేకరీ, హోటల్స్, రెస్టారెంట్లకు కావాల్సిన అన్ని రకాల కిచెన్ ఎక్విప్మెంట్స్ లభించునని తెలిపారు. అన్ని రకాల గ్యాస్, క్యాంటీన్ స్టౌవ్స్, ఫాస్ట్ ఫుడ్ సెంటర్ల కౌంటర్లు లభిస్తాయని అన్నారు. కమర్షియల్, డొమెస్టిక్ ప్రదేశాలలో గ్యాస్ పైప్ లైన్ చేయబడునని తెలిపారు. సూర్యాపేట పట్టణ, పరిసర ప్రాంతాల ప్రజలు తమను ఆదరించి తాము అందించే సేవలను వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో యుగేంధర్, పున్నమ్మ, మదన్, కరుణాకర్, జ్ఞానేందర్ తదితరులు పాల్గొన్నారు.




# విస్తృతంగా యాంటీ డ్రగ్స్ పై అవగాహన సదస్సు

**నేరేడుచర్ల, జూన్ 26 (జనంసాక్షి) :** డ్రగ్స్ రహిత సమాజం కోసం ప్రతి ఒక్కరూ పోలీసులకు సహకరించాలని ఎస్ఐ సైదిరెడ్డి అన్నారు. కల్లూరు గ్రామంలో నేరేడుచర్ల పోలీస్ స్టేషన్ ఆధ్వర్యంలో మాదకద్రవ్యాల నిర్మూలనపై (యాంటీ డ్రగ్స్) ఒక ప్రత్యేక అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ సైదిరెడ్డి, మాట్లాడుతూ మాదకద్రవ్యాల అలవాటు వల్ల కలిగే అనర్థాలను వివరించారు. యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండి, ఉజ్వల భవిష్యత్తును నిర్మించుకోవాలని పిలుపునిచ్చారు. గ్రామంలో ఎవరైనా గంజాయి లేదా ఇతర నిషేధిత డ్రగ్స్ విక్రయించినా, రవాణా చేసినా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, పోలీస్ సిబ్బంది, గ్రామస్తులు, పాల్గొన్నారు.

# మాజీ ఉపసర్పంచ్ కుమార్తె వివాహానికి రూ.50 వేల సాయం అందించిన ఎమ్మెల్యే

**భూదాన్ పోచంపల్లి, జూన్ 26 (జనంసాక్షి):** మండలంలోని దంతూరు గ్రామ మాజీ ఉపసర్పంచ్ బోదాసు శ్రీనివాస్ ఇటీవల గుండెపోటుతో మృతి చెందిన విషయం తెలిసిందే. ఆయన కుమార్తె యమున వివాహం గురువారం ధర్మోజిగూడెంలోని జై కన్వెన్షన్ హాల్లో ఘనంగా జరిగింది. ఈ వివాహ వేడుకకు ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. అనంతరం దివంగత మాజీ ఉపసర్పంచ్ కుటుంబానికి అండగా నిలుస్తూ కుమార్తె వివాహం కోసం రూ.50 వేల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు పాక మల్లేష్ యాదవ్, మండల పార్టీ అధ్యక్షులు ఉప్పునూతల వెంకటేష్ యాదవ్, నాయకులు మన్నే వెంకటరెడ్డి, సర్పంచ్ గోరుగంటి సువర్ణ రవీందర్, మాజీ సర్పంచ్ దోటి కుమార్ యాదవ్, మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి బోదాసు చిన్నయ్య, బోదాసు వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.



# తమ్మడపల్లిలో జోరుగా ఎస్ఐఆర్ ప్రక్రియ

- పట్టిష్టమైన ఓటర్ల జాబితా రూపకల్పనే లక్ష్యం
- ఇంటింటికీ వెళ్లి వివరాలు సేకరిస్తున్న బిఎల్వోలు

**మర్రిగూడ, జూన్ 26 (జనంసాక్షి)** భారత ఎన్నికల సంఘం చేపట్టిన స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (సార్) కార్యక్రమం నల్లగొండ జిల్లా మర్రిగూడ మండలం తమ్మడపల్లి గ్రామంలో విస్తృతంగా కొనసాగుతోంది. ఓటర్ల జాబితాను మరింత పారదర్శకంగా, తప్పుల్లేకుండా రూపొందించాలనే ఉద్దేశంతో చేపట్టిన ఈ కార్యక్రమంలో భాగంగా బూత్ లెవల్ అధికారులు ఇంటింటికీ వెళ్లి ఓటర్ల వివరాలను సేకరిస్తున్నారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటు హక్కు అత్యంత విలువైనదిగా భావించే ఎన్నికల సంఘం, అర్హులైన ప్రతి పౌరుడు ఓటరుగా నమోదవడంతో పాటు, అనర్హులు జాబితాలో లేకుండా ఉండేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టింది. ఇందులో భాగంగా గ్రామాల్లో ఇంటింటి సర్వే నిర్వహిస్తూ ఓటర్ల వివరాలను సరిచూసి, కొత్త ఓటర్లను నమోదు చేయడం, మరణించిన వారి పేర్లు తొలగించడం, చిరునామా మారిన వారి వివరాలను నవీకరించడం వంటి ప్రక్రియలు కొనసాగుతున్నాయి. తమ్మడపల్లి గ్రామంలో శుక్రవారం బిఎల్వోలు గ్రామంలోని ప్రతి ఇంటిని సందర్శించి ఎన్యూమరేషన్ ఫారాలను పంపిణీ చేశారు. కుటుంబ సభ్యుల వివరాలు, పుట్టిన తేదీ, శాశ్వత చిరునామా, తల్లిదండ్రుల వివరాలు, ఆధార్, మొబైల్ నంబర్ తదితర వివరాలను నమోదు చేయాలని ప్రజలకు సూచించారు. పూర్తి చేసిన ఫారాలను సేకరిస్తూ గ్రామస్తులకు ఓటరు నమోదు ప్రాధాన్యతను వివరించారు. అధికారుల ప్రకారం, జూన్ 25 నుంచి ప్రారంభమైన ఈ ప్రత్యేక సవరణ కార్యక్రమం జూలై 24 వరకు కొనసాగనుంది. ముఖ్యంగా 18 సంవత్సరాలు నిండిన యువత తప్పనిసరిగా ఓటరుగా నమోదు చేసుకోవాలని, అలాగే గతంలో నమోదైన వివరాల్లో ఏవైనా పొరపాట్లు ఉంటే వాటిని సరిచేసుకోవాలని సూచిస్తున్నారు. ఎన్నికల సంఘం ఈసారి ఓటర్ల జాబితా ప్రక్షాళనపై ప్రత్యేక దృష్టి సారించింది. దీని ద్వారా నకిలీ ఓట్లు, ద్వంద్వ నమోదులు, అనర్హుల పేర్లను తొలగించి, నిజమైన అర్హులైన ఓటర్లతో జాబితాను రూపొందించాలన్నదే ప్రధాన ఉద్దేశమని అధికారులు చెబుతున్నారు. దీనివల్ల భవిష్యత్ ఎన్నికలు మరింత పారదర్శకంగా, విశ్వసనీయంగా నిర్వహించేందుకు అవకాశం కలుగుతుందని పేర్కొంటున్నారు. అయితే గ్రామీణ ప్రాంతాల్లో కొంతమంది ప్రజల్లో అవగాహన లోపం, అవసరమైన పత్రాల కొరత వంటి సమస్యలు ఎదురవుతున్నాయని, అందుకే బిఎల్వోలు లు ప్రత్యక్షంగా ఇంటింటికీ వెళ్లి సందేహాలను నివృత్తి చేస్తూ ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారని అధికారులు తెలిపారు.





## సర్ కార్యక్రమాన్న పకడ్బందీగా నిర్వహించాలి.. తహసిల్దార్

**హాలియా జనంసాక్షి జూన్ 26**

భారత ఎన్నికల సంఘం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేయబడుతున్న ఎస్ ఆర్ ఐ ప్రక్రియ తెలంగాణ రాష్ట్రంలో జూన్ 24 నుండి జులై 24 వరకు నిర్వహిస్తున్నట్లు అనుములతహసీల్దార్ చందర్ రావు తెలిపారు శుక్రవారం నాడు ఆలియా మున్సిపాలిటీలో మూడో వార్డులో 167 బూతు లో. స్థానిక కౌన్సిలర్ కుందూరు వెంకటరెడ్డి తో కలిసి ఇంటింట సర్వే కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రెండు చోట్ల ఓటు లేకుండా చూడటం మరణించిన వారి ఓట్లు తొలగించటం సర్ ఉద్దేశమని తెలిపారు. సర్ ప్రక్రియలో ఎలాంటి పొరపాట్లు లేకుండా బి ఎల్ ఓ లు పగడ్బందీగా నిర్వహించాలని సూచించారు ప్రతి ఓటర్కు ఎస్ ఐ ఆర్ పత్రం అందజేసి అవగాహన కల్పించి చూడాలన్నారు. ఎస్ ఐ ఆర్ ఫామ్ లో ఓటరు ఉద్దేశపూర్వకంగా తప్పుడు సమాచారం ఇస్తే శిక్ష తప్పదని సూచించారు ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ చెరుపల్లి ముత్యాలు మూడో వార్డు టిఆర్ఎస్ ఇన్చార్జి ఉద్యమకారుడు వ ర్ర వెంకటరెడ్డి రమణయ్య లక్ష్మణ్ బిఎల్వోలు తదితరులు పాల్గొన్నారు.

## అయ్యప్ప దేవాలయ నూతన అధ్యక్షుడికి ఘన సన్మానం

**దేవరకొండ, జూన్ 26(జనంసాక్షి)**

దేవరకొండ పట్టణంలోని ప్రసిద్ధి చెందిన శ్రీ అయ్యప్ప దేవాలయం నూతన అధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరించిన నక్క వెంకటేశ్వర్లును యాదవ సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా సన్మానం చేశారు. స్థానిక శ్రీ మద్దెలమ్మ దేవాలయంలో నిర్వహించిన ఈ సన్మాన కార్యక్రమంలో యాదవ సంఘం నాయకులు, మాజీ ఎంపీపీ నల్లగాసు జాని యాదవ్ పూలమాలలు వేసి, శాలువాతో సత్కరించి శు భాకాంక్షలు తెలిపారు. అనేక దేవాలయాలకు నిర్మాణాలు చేపట్టి, విగ్రహ ప్రతిష్టలు చేపట్టిన మహోన్నత వ్యక్తి శ్రీ అయ్యప్ప దేవాలయ అధ్యక్షుడిగా ఏకగ్రీవ ఎన్నిక కావడం శుభ పరిమాణం అని అన్నారు. అధ్యక్షుడు మాట్లాడుతూ, ఆలయ అభివృద్ధికి కృషి చేస్తానని, భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు కమిటీ సభ్యులతో కలిసి పనిచేస్తానని తెలిపారు. కార్యక్రమంలో యాదవ సంఘం నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# ఆర్.ఎస్. ప్రవీణ్ కుమార్ హత్యకు కుట్ర!

## భద్రత, బుల్లెట్ ప్రూఫ్ వాహనాన్ని కొనసాగించాలి: ఎస్ఎస్‌యు నేత అజయ్ స్వేరో

**మోటకొండూరు,జూన్ 26(జనంసాక్షి):**

మాజీ ఐపీఎస్ అధికారి, బహుజన నేత డాక్టర్ ఆర్.ఎస్. ప్రవీణ్ కుమార్‌కు కల్పిస్తున్న భద్రతను, బుల్లెట్ ప్రూఫ్ వాహనాన్ని వెంటనే కొనసాగించాలని స్వేరో స్టూడెంట్ యూనియన్ యాద్రాద్రి భువనగిరి జిల్లా ఇన్‌ఛార్జ్, విద్యార్థి నాయకుడు వంగపల్లి అజయ్ స్వేరో ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కక్షసాధింపు చర్యల్లో భాగంగానే ఆయన భద్రతను తొలగించి, హత్యకు కుట్ర చేస్తున్నారని ఆయన సంచలన ఆరోపణలు చేశారు.

**ఉమ్మడి రాష్ట్రంలో విశేష సేవలు - మావోయిస్టుల నుంచి ముప్పు**

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లో సుమారు 26 ఏళ్ల పాటు పోలీస్ శాఖలో ప్రాణాలకు తెగించి సేవలు అందించిన ఘనత ఆర్.ఎస్. ప్రవీణ్ కుమార్‌ది అని అజయ్ గుర్తుచేశారు. నాడు ఎలాంటి ఆయుధాలు, భద్రత లేకుండా అటవీ ప్రాంతాలకు వెళ్లి మావోయిస్టులతో చర్చలు జరిపారని, వందలాది మంది నక్సలైట్లను జనజీవన స్రవంతిలో కలిపారని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో మావోయిస్టులు, వారి సానుభూతిపరుల నుంచి ఆయనకు ఎప్పుడూ ప్రాణహాని ఉంటుందని, ఈ ముప్పును గ్రహించే గత ప్రభుత్వాలు ఆయనకు బుల్లెట్ ప్రూఫ్ వాహనంతో పాటు పటిష్ట భద్రతను కల్పించాయని స్పష్టం చేశారు.

**ప్రభుత్వ తీరుపై అనుమానాలు**

ప్రస్తుత సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం చేస్తున్న అరాచకాలను, అవినీతిని, అన్యాయాలను డా. ఆర్.ఎస్. ప్రవీణ్ కుమార్ ధైర్యంగా నిలదీస్తున్నారనే అక్కసుతోనే.. కావాలని కక్షపూరితంగా ఆయన సిబ్బందిని, బుల్లెట్ ప్రూఫ్ కారును తొలగించేందుకు కుట్ర పన్నుతున్నారని అజయ్ స్వేరో ఆరోపించారు.



ప్రభుత్వ తీరు చూస్తుంటే ప్రవీణ్ కుమార్ హత్యకు రేవంత్ రెడ్డి కుట్ర పన్నుతున్నారన్న అనుమానాలు వ్యక్తమవు తున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. తక్షణమే ప్రభుత్వం స్పందించి, ఎలాంటి రాజకీయ కక్షసాధింపులకు తావులేకుండా డా. ఆర్.ఎస్. ప్రవీణ్ కుమార్‌కు యథాతథంగా బుల్లెట్ ప్రూఫ్ వాహనాన్ని, అవసరమైన భద్రతా సిబ్బందిని కొనసాగించాలని ఆయన డిమాండ్ చేశారు.



## నాగలి పట్టిన హాలియా మున్సిపల్ చైర్మన్.. రైతు శ్రమకు సెల్యూట్

**హాలియా, జూన్ 26 జనంసాక్షి:**

ప్రజా సేవతో పాటు వ్యవసాయ పనుల్లోనూ భాగస్వామ్యం అవుతూ హాలియా మున్సిపల్ చైర్మన్ చింతల చంద్రారెడ్డి ఆదర్శంగా నిలిచారు. స్వయంగా నాగలి పట్టి పొలాన్ని దున్నుతూ రైతు జీవితంలోని శ్రమను అనుభవించారు. దేశానికి అన్నం అందించే రైతు కష్టాన్ని ప్రతి ఒక్కరూ గుర్తించాలని ఆయన ఈ సందర్భంగా పేర్కొన్నారు. వ్యవసాయం కేవలం ఒక వృత్తి మాత్రమే కాదని, సమాజానికి జీవనాధారమని చైర్మన్ తెలిపారు. రైతు చెమటతోనే ప్రతి ఇంటికి అన్నం చేరుతుందని, రైతు సంక్షేమమే గ్రామాభివృద్ధికి, గ్రామాభివృద్ధే దేశ ప్రగతికి బాటలు వేస్తుందని అన్నారు. ప్రజలకు సేవ చేయడం తన బాధ్యత అయితే.. రైతులతో కలిసి పొలంలో పని చేయడం కూడా అదే ప్రజా సేవలో భాగమేనని ఆయన అభిప్రాయపడ్డారు. రైతు కష్టసుఖాలను దగ్గర నుంచి తెలుసుకొని, వారి అభ్యున్నతికి అవసరమైన చర్యలకు ఎల్లప్పుడూ కృషి చేస్తానని తెలిపారు. నాగలి పట్టి వ్యవసాయ పనుల్లో పాల్గొన్న మున్సిపల్ చైర్మన్ చింతల చంద్రారెడ్డి తీరును రైతులు, గ్రామస్థులు అభినందించారు. ప్రజా ప్రతినిధి రైతు శ్రమను గౌరవిస్తూ పొలంలోకి దిగడం అభినందనీయమని వారు పేర్కొన్నారు.

## మొహరం వేడుకలు ప్రశాంతంగా నిర్వహించుకోవాలి సిఐ నవీన్ కుమార్, ఎస్ఐ అజ్మీరా రమేష్

**కొండమల్లేపల్లి, జూన్ 26 (జనంసాక్షి):** మొహరం పండుగను ప్రశాంతంగా నిర్వహించుకోవాలని కొండమల్లేపల్లి సిఐ నవీన్ కుమార్ తెలిపారు. జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఆదేశాల మేరకు వారు గురువారం సాయంత్రం మండల పరిధిలోని గుమ్మ డవల్లి గ్రామాన్ని సందర్శించి మొహర్రం నిర్వాహకులు, గ్రామస్థులతో మాట్లాడుతూ పండుగను అందరూ కులమతాలకు అతీతంగా కలిసిమెలిసి సామరస్యపూర్వకంగా జరుపుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ మొహర్రం పండుగ త్యాగం, స్ఫూర్తికి ప్రతీక అని విశ్వాసం, నమ్మకం కోసం అత్యంత గొప్ప మానవతాహృదయం కలిగిన ముహమ్మద్ ప్రవక్త గారి మనవడు హజరత్ ఇమామ్ హుస్సేన్ చేసిన బలిదానాన్ని గుర్తు చేసుకోవటమే మొహర్రం అని అన్నారు. మానవ జాతిలో త్యాగం ఎంతో గొప్పదని మంచితనం, త్యాగాన్ని గుర్తు చేసుకోవటమే మొహర్రం వేడుకలకు నిజమైన అర్థమని అన్నారు. కర్బలా మైదానంలో హజ్రత్ ఇమామ్ హుస్సేన్ త్యాగా నికి ప్రపంచం మొత్తం కన్నీళ్ళతో హజ్రత్ ఇమామ్ హుస్సేన్ ను తలుచుకుం టారని అన్నారు. వారివెంట ఎస్ఐ అజ్మీరా రమేష్, గ్రామ సర్పంచ్ ఆదిరాల రమేష్ కుమార్ గ్రామ పెద్దలు తదితరులు ఉన్నారు.



## కాంగ్రెస్ ప్రభుత్వపు అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

**సూర్యాపేట (జనంసాక్షి):**

సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు యువజన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ప్రత్యేక చొరవ చూపాలని ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి, మున్సిపల్ చైర్ పర్సన్ మొరిశెట్టి నివేదిత లక్ష్మీ అన్నారు. శుక్రవారం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం రెడ్ హౌస్ లో జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎలిమినేటి అభినయ్ నాయుడు అధ్యక్షతన జరిగిన జిల్లా యువజన కాంగ్రెస్ కార్యవర్గ విస్తృత స్థాయి సమావేశానికి వారు ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడారు. జిల్లా వ్యాప్తంగా యువజన కాంగ్రెస్ చేపట్టిన కార్యక్రమాలపై సమీక్ష నిర్వహించి, రాబోయే రోజుల్లో చేపట్టాల్సిన కార్యక్రమాలపై దిశానిర్దేశం చేశారు. అనం తరం సర్వోత్తమ్ రెడ్డి మాట్లాడుతూ కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలను యువజన కాంగ్రెస్ శ్రేణులు ప్రజలకు వివరించాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ సూచనలను అనుసరిస్తూ కేంద్ర ప్రభుత్వంపై, ప్రజా సమస్యలపై నిరసన కార్యక్రమాలు చేపట్టాలని అన్నారు. పట్టణ యువజన కాంగ్రెస్ కమిటీ పూర్తి స్థాయి నియామకం కొరకు గ్రామీణ, వార్డు స్థాయికి వెళ్లాలన్నారు. ఉత్సాహవంతుల నుండి దరఖాస్తులు తీసు కోవడం జరుగుతుందన్నారు. కాంగ్రెస్ పార్టీకి ప్రతిబింబం యువజన కాంగ్రెస్ అని అన్నారు. సర్ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ కార్యకర్తలు బూత్ ఏజెంట్లతో సమన్వయం చేసుకుంటూ పనిచేయాలని సూచించారు. బూత్ ఏజెంట్లకు ఐడి కార్డులు అందజేయడం జరుగుతుందన్నారు. ఓటర్లకు అవగాహన కల్పిస్తూ ఒక్క ఓటు కూడా తీసివేయకుండా పార్టీ నాయకులు, కార్యకర్తలు పని చేయాలన్నారు. న్యాయవాదుల రక్షణ కోసం చట్టం తీసుకొచ్చిన ఘనత కాంగ్రెస్ పార్టీదేనని పేర్కొన్నారు. పార్టీలో కష్టపడి పని చేసే వారికి ఎల్లప్పుడూ



గుర్తింపు ఉంటుందని, మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్ రెడ్డి యూత్ కాంగ్రెస్ నాయకులను ఆదరించే వారిని, వారికి పార్టీలో ప్రాధాన్యత కల్పించారని తాను కూడా అదే బాటలో పయనిస్తాయని చెప్పారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ ఎండీ షఫీవుల్లా, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కుమ్మరికుంట్ల వేణుగోపాల్, జిల్లా కాంగ్రెస్ పార్టీ కోశాధికారి కక్కిరేణి శ్రీనివాస్, యూత్ కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు ఎలిమినేటి సురేష్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు అంజద్ అలి, పార్టీ నాయకులు వీరన్న నాయక్, తంగెళ్ల కరుణాకర్ రెడ్డి ,అబ్దుల్ రహీం, కౌన్సిలర్లు కొండపల్లి దిలీప్ రెడ్డి, నాగుల వాసు, సునీల్ రెడ్డి , తన్వీర్ హుస్సేన్, పోలగాని బాలుగౌడ్, వేములకొండ పద్మ, శ్రావ్య రెడ్డి, బొడ్డు సాయి, జవహర్ తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా అంతర్జాతీయ మాదకద్రవ్యాల వ్యతిరేక దినోత్సవ అవగాహన ర్యాలీ

**పెద్దవూర, జూన్ 26 (జనంసాక్షి)**
అంతర్జాతీయ మాదకద్రవ్యాల వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకొని శుక్రవారం మండల కేంద్రంలో డ్రగ్స్ నిర్మూలనపై ప్రజల్లో చైతన్యం కల్పించేందుకు భారీ అవగాహన ర్యాలీ నిర్వహించారు. పెద్దవూర సబ్ ఇన్స్పెక్టర్ (ఎస్ఐ) గోపాలరావు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో యువత, విద్యార్థులు మరియు స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ర్యాలీలో పాల్గొన్న వారు "హజీఎ ఔనీ బినీ ఆతీబీణబ ? హజీఎ జవబ బినీ ఒతిటవ (డ్రగ్స్‌కు నో చెప్దాం ? జీవితానికి ఎస్ చెప్దాం) అనే నినాదాలతో కూడిన ప్లకార్డులు, బ్యానర్లను ప్రదర్శిస్తూ పట్టణ వీధుల్లో మార్చ్ నిర్వహించారు. మాదకద్రవ్యాల వినియోగం వల్ల కలిగే దుష్పరిణామాలపై ప్రజలకు, ముఖ్యంగా యువతకు పోలీసులు ఈ సందర్భంగా అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్ఐ గోపాలరావు మాట్లాడుతూయువత డ్రగ్స్ వంటి వ్యసనాలకు దూరంగా ఉండి,




ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవరచుకోవాలి. మాదకద్రవ్యాల బారిన పడకుండా విద్యార్థులు, యువత ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండాలి. సమాజంలో డ్రగ్స్ విక్రయాలు లేదా వినియోగానికి సంబంధించిన ఎలాంటి సమాచారం తెలిసినా వెంటనే 1908 టోల్ ఫ్రీ నంబర్‌కు గానీ లేదా స్థానిక పోలీసులకు గానీ సమాచారం అందించాలి. సమాచారం ఇచ్చిన వారి వివరాలను పూర్తిగా గోప్యంగా ఉంచుతాము. డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణానికి ప్రజలందరూ సహకరించాలని, దేశ భవిష్యత్తు అయిన యువతను కాపాడుకోవడానికి ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పలువురు పోలీసు సిబ్బంది, ఉపాధ్యాయులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.

### యువత మాదకద్రవ్యాలతో

# జీవితాలను బలి చేసుకోవద్దు

### ఎస్పీ ఆకాంక్ష యాదవ్

**యాదాద్రి, కరస్పాండెంట్ జూన్ 26 (జనం సాక్షి)**
యువత మాదక ద్రవ్యాలతో తమ జీవితాలను బలి చేసుకోవద్దని యాదాద్రి భువనగిరి జిల్లా ఎస్పీ ఆకాంక్ష యాదవ్ అన్నారు. శుక్రవారం భువనగిరి పట్టణంలో అంతర్జాతీయ




మాదకద్రవ్యాల వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకొని పోలీస్ శాఖ ఆధ్వర్యంలో 2కే రన్ అవగాహన ర్యాలీని నిర్వహించారు. ర్యాలీని ప్రారంభించిన ఎస్పీ ఆకాంక్ష యాదవ్ మాట్లాడుతూ యువత మత్తు పదార్థాలకు అలవాటు పడి తమ జీవితాలను నాశనం చేసుకోవద్దని మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని అన్నారు. యువత, విద్యార్థులు చెడు వ్యసనాలకు అలవాటు పడకుండా క్రీడలు వైపు దృష్టి సారించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయం చైర్మన్ అవేస్ చిస్తి, పోలీస్ ఉన్నత అధికారులు, సిబ్బంది, యువకులు పాల్గొన్నారు.

# లక్ష్మాపురం రిజర్వాయర్ పనులు తక్షణమే పూర్తి చేయాలి : పాలడుగు నాగార్జున

**నాంపల్లి,జూన్ 26 (జనంసాక్షి)**
సిపిఐ(ఎం) నాంపల్లి మండల కమిటీ సమావేశం శుక్రవారం నాంపల్లి మండల కేంద్రంలో జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సిపిఐ(ఎం) నల్గొండ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పాలడుగు నాగార్జున పాల్గొని ప్రసంగించారు నాంపల్లి మండలంలో ఉన్న లక్ష్మాపురం రిజర్వాయర్ పనులు వేగవంతం చేసి అధిక నిధులు కేటాయించి త్వరితగతన పూర్తి చేసి ఈ ప్రాంతంలో సాగు తాగునీరు అందించాలని ఆయన డిమాండ్ చేశారు గ్రామీణ ప్రాంతాలలో ఊర్లలో రోడ్లు అస్తవ్యస్తంగా ఉన్నాయని అదే విధంగా బంగారు గడ్డ నుండి కొత్త బాయి వరకు డబుల్ రోడ్డు శాంక్షన్ అయి సంవత్సరాలు గడుస్తున్నా పనులు సాగటం లేదని ప్రయాణికులకు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు అని ఈ పనులు తక్షణమే పూర్తి చేయాలని లేని ఎడల ఉద్యమ రూపం దాల్చాల్సిన పరిస్థితి వస్తుందని హెచ్చరించారు ఈ సమస్యలు మునుగోడు ఎమ్మెల్యే బాధ్యత తీసుకుని ముందుండి చేయించాలని ఆయన అన్నారు గ్రామీణ రోడ్లు వర్షాకాలం వచ్చింది కాబట్టి రోడ్లు చిత్తడి చిత్తడిగా మారి చెత్తాచెదారంతో పరిసరాలు అపరిశుభ్రంగా మారి రోగాల బారిన ప్రజలు పడే ప్రమాదం ఉంది అని ఆయన హెచ్చరించారు రైతులకు ఇబ్బందిగా ఉన్న యూరియా యాప్ని రద్దు చేయాలని



నాణ్యమైన విత్తనాలు ఎరువులు సరఫరా చేయాలని కల్తీ ఎరువులను అరికట్టాలని ఎప్పటికప్పుడు అధికారులు తనిఖీలు చేసి నాణ్యమైన ఎరువులనే ఇవ్వాలని ఈ సందర్భంగా ఆయన తెలిపారు ప్రభుత్వ పాఠశాలలు మొదలైనవి పిల్లలకు టాయిలెట్స్ పుస్తకాలు డ్రెస్సులు భోజనాలు ఉపాధ్యాయులు తరగతి గదులు వాటి సమస్యల పరిష్కారం మండల వ్యాప్తంగా సిపిఎం పార్టీ సర్వేలు నిర్వహించి వాళ్ల సమస్యల పరిష్కారం కోసం ఉద్యమిస్తామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి నాంపల్లి చంద్రమౌళి, మండల కమిటీ సభ్యులు వాసిపాక ముత్తిలింగం ,నాంపల్లి రమణ, కొమ్ము ముఖేష్ ,పల్లెటి వెంకటయ్య ,కొమ్ము లక్ష్మయ్య ,రాజు, ఎల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

### యాదాద్రి ఈవో పదవీకాలం

# ఏడాది పాటు పొడిగింపు

**యాదాద్రి, కరస్పాండెంట్ జూన్ 26 (జనంసాక్షి)**



యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మి నరసింహ స్వామి ఆలయ కార్య నిర్వహణాధికారి (ఈఓ) జె. భవానీ శంకర్ పదవీకాలాన్ని తెలంగాణ ప్రభుత్వం మరో ఏడాది పాటు పొడిగించింది. ఈవో భవాని శంకర్ ఈనెల 30న పదవీ విరమణ చేయాల్సి ఉండగా ఆలయ విస్తరణ, కొనసాగుతున్న అభివృద్ధి పనులను, భక్తులకు అందిస్తున్న సేవలను గుర్తించి ప్రభుత్వం ఆయన అవసరాన్ని దృష్టిలో పెట్టుకొని పదవీ మరో సంవత్సరం పాటు పొడిగించింది.



# ఈనెల 28న పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి.. డాక్టర్ రామకృష్ణ

**కనగల్లు, జూన్ 26 (జనం సాక్షి)**
ఈనెల 28న జరిగే పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కనగల్లు ప్రాథమిక వైద్యాధికారి డాక్టర్ద గాదరి రామకృష్ణ కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల వ్యాప్తంగా 0.5 సంవత్సరాలలోపు ఉన్న 4450 మంది చిన్నారులను గుర్తించినట్లు వీరికి 36 కేంద్రాలను ఏర్పాటుచేసి ప్రతి కేంద్రంలో వైద్య సిబ్బందిని అందుబాటులో ఉంచినట్లు పేర్కొన్నారు. రెండు పోలియో చుక్కలు నిండు జీవితానికి వెలుగులని ఈ అవకాశాన్ని చిన్నారుల తల్లిదండ్రులు సద్వినియోగ పరుచుకోవాలని సూచించారు.

# దేవరకొండ నియోజకవర్గ మేరు సంఘం అధ్యక్షునిగా వెన్నం శేఖర్

**చింతపల్లి, జూన్ 26 (జనంసాక్షి)**
దేవరకొండ నియోజకవర్గ మేరు సంఘం నియోజకవర్గ స్థాయి కమిటీ ఎన్నికలు శుక్రవారం దేవరకొండలోని స్పోర్ట్స్ క్లబ్ అసోసియేషన్




భవనంలో ఘనంగా నిర్వహించారు. ఈ ఎన్నికల్లో దేవరకొండ నియోజకవర్గ పరిధిలోని ఎనిమిది మండలాల అధ్యక్షులు, సంఘ పెద్దలు, మేరు బంధువులు ఉత్సాహంగా పాల్గొన్నారు.ఎన్నికల అధికారులుగా తాడూరు శ్రీనివాస్, నల్లగొండ జిల్లా మాజీ ఉపాధ్యక్షులు రేణిగుంట్ల వెంకటయ్య వ్యవహరించగా, దేవరకొండ మేరు సంఘం అధ్యక్షుడు మునగాల గణేష్ ఆధ్వర్యంలో ఎన్నికల ప్రక్రియ ప్రశాంత వాతావరణంలో నిర్వహించారు.ఈ ఎన్నికల్లో చింతపల్లి మండలానికి చెందిన వెన్నం శేఖర్ మేరు దేవరకొండ నియోజకవర్గ మేరు సంఘం అధ్యక్షునిగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ప్రధాన కార్యదర్శిగా పానుగంటి శ్రీకాంత్, కోశాధికారిగా మునగాల సుభాష్ ఎన్నికయ్యారు. అలాగే దేవరకొండ పట్టణానికి చెందిన తాళ్ల సురేష్ నియోజకవర్గ గౌరవ సలహాదారుగా ఏకగ్రీవంగా ఎంపికయ్యారు.నూతన కమిటీ ఎన్నిక సందర్భంగా సంఘ సభ్యులు, మేరు బంధువులు హర్షం వ్యక్తం చేస్తూ నూతన నాయకత్వానికి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు వెన్నం శేఖర్ మాట్లాడుతూ, తమపై ఉంచిన విశ్వాసానికి అందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు. మేరు సంఘం అభివృద్ధి, బంధువుల ఐక్య క్షేమం కోసం సమిష్టిగా కృషి చేస్తామని ఆయన పేర్కొన్నారు.

# మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలని అవగాహన ర్యాలీ

**చింతపల్లి, జూన్ 26(జనంసాక్షి)**
అంతర్జాతీయ మాదక ద్రవ్యాల దుర్వినియోగం మరియు అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం సందర్భంగా శుక్రవారం చింతపల్లి మండల కేంద్రంలోని అవగాహన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ ముత్యాల రామ్మూర్తి తమ సిబ్బందితో కలిసి ప్రజల్లో చైతన్యం కల్పించే లక్ష్యంతో ర్యాలీ, మానవహారం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ మాదక ద్రవ్యాల వినియోగం వల్ల యువత, కుటుంబాలు, సమాజంపై పడే తీవ్ర దుష్ప్రభావాలను వివరించారు. అలాగే మాదక ద్రవ్యాల అక్రమ రవాణా, వినియోగానికి పాల్పడే వారిపై అమలులో ఉన్న చట్టాలు, వాటి కింద విధించే కఠిన శిక్షల గురించి ప్రజలకు అవగాహన కల్పించారు.అనంతరం మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలని, వాటి నిర్మూలనకు ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతగా కృషి చేయాలని ప్రతిజ్ఞ చేయించారు. సమాజంలో మాదక ద్రవ్యాల నిర్మూలనకు ప్రజల భాగస్వామ్యం ఎంతో అవసరమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో సిబ్బంది, ప్రజాప్రతినిధులు, విద్యార్థులు, యువత, స్థానికులు పాల్గొని మాదక ద్రవ్యాల వ్యతిరేకంగా ఐక్యంగా పోరాడాలని సంకల్పం వ్యక్తం చేశారు.



## తెలంగాణ రాజ్యాధికార పార్టీ మండల అధ్యక్షుడిగా దప్పు యాదగిరి నియామకం



**అడ్డగూడూర్/జూన్ 26 (జనంసాక్షి)**
తెలంగాణ రాజ్యాధికార పార్టీ అడ్డగూడూర్ మండల అధ్యక్షులుగా దప్పు యాదగిరి నియమితులయ్యారు. గురువారం హైదరాబాదులోని టీఆర్ఆర్పి పార్టీ అధినేత తీన్మార్ మల్లన్న చేతుల మీదుగా అడ్డగూడూరు టి.ఆర్. పి మండల అధ్యక్షులుగా దప్పు యాదగిరి ని ప్రకటిస్తూ నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా తీన్మార్ మల్లన్న మాట్లాడుతూ.. గ్రామ గామాన పార్టీ నిర్మించి పార్టీ బలైపోతానికి కృషి చేయాలన్నారు. అనంతరం దప్పు యాదగిరి మాట్లాడుతూ నాపై నమ్మకంతో టిఆర్పి అడ్డగూడూరు మండల అధ్యక్షులుగా నియమించిన తీన్మార్ మల్లన్న కు , పార్టీ పెద్దలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. పార్టీ బలోపేతానికి నా వంతు సహాయ సహకారాలు అందిస్తూ, పార్టీని ముందుకు తీసుకెళ్తానని తెలిపారు.

## సింగన్నగూడెంలో డబుల్ బెడ్ రూమ్ పెండింగ్ పనులను త్వరగా పూర్తి చేయాలి అడిషనల్ కలెక్టర్ భాస్కరరావు

**యాదాద్రి, కరస్పాండెంట్ జూన్ 26 (జనంసాక్షి)**



సింగన్నగూడెంలో డబుల్ బెడ్ రూమ్ కాలనీలో పెండింగ్ పనులను త్వరగా పూర్తి చేయాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కరరావు సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం భువనగిరి మున్సిపాలిటీ పరిధిలోని సింగన్నగూడెం డబుల్ బెడ్ రూమ్ కాలనీని అదనపు కలెక్టర్ సందర్శించి, కాలనీలో జరుగుతున్న అభివృద్ధి పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ కాలనీలో నిర్మాణ పనుల పురోగతి, మౌలిక సదుపాయాల కల్పన, తాగునీరు, విద్యుత్, అంతర్గత రహదారులు, డ్రైనేజీ తదితర అంశాలను పరిశీలించి, మిగిలిన పనులను త్వరితగతిన పూర్తి చేసి లబ్ధిదారులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. పనుల్లో నాణ్యతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని, నిర్దేశిత గడువులోగా అన్ని పనులను పూర్తి చేసేలా అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు. కాలనీలో ఉన్న సమస్యలను గుర్తించి, వాటి పరిష్కారానికి అవసరమైన చర్యలు వెంటనే చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పిడి హౌసింగ్ అలివేలు, సంబంధిత ఇంజినీరింగ్ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఆర్ట్స్ గ్రూపులకు పెరుగుతున్న ఆదరణ

**కోదాడ,( జనంసాక్షి):**
ఎంత చదివినా ఎంత పెద్ద ఉద్యోగం చేసిన విలువలు,నైతికత లేకపోతే ఆ చదువు నిరార్ధకం. సామాజిక విలువలు లేకపోతే సమాజం పతనం తప్పదు. చిన్ననాటి నుండి విద్యార్థులకు అలాంటి విద్యను అందిస్తే తల్లిదండ్రులను, ఉపాధ్యాయులను, పెద్దలను, కుటుంబాన్ని, గౌరవించే మంచి పౌరుడుగా ఎదగడానికి ఆస్కారం ఉంటుంది. అలాంటి విద్యను గతంలో అందించారు. ప్రస్తుత పరిస్థితులలో ప్రభుత్వం, విద్యార్థి లోకం విస్మరిస్తున్నది. ఏదైనా సమస్యపై పోరాడే నాయకత్వ లక్షణాలు విద్యార్థులలో కొరవడింది. అలాంటి నాయకత్వ లక్షణాలు నేర్పే శాస్త్రాలు సామాజిక శాస్త్రాలు మాత్రమే. తల్లిదండ్రులు తమ పిల్లలకు చదువుతో పాటు మానవీయ విలువలతో కూడిన విద్య కోరుకుంటున్నారు ఇప్పుడిప్పుడే ఆర్ట్స్ గ్రూపుల వైపు విద్యార్థులు, తల్లిదండ్రులు దృష్టి సారిస్తున్నారు. ఇంటర్ స్థాయిలో హెచ్ఇసి, ఎంఇసి, సిఇసి లాంటి గ్రూపులో మంచి ఉద్యోగ అవకాశాలు కూడా ఉన్నాయి. డిగ్రీలో ఆర్ట్స్ గ్రూపులతో అనేక ప్రభుత్వ, ప్రైవేట్ ఉద్యోగ ఉపాధి అవకాశాలు మెండుగా ఉన్నాయి. ప్రభుత్వం ఈ కోర్సులపై దృష్టి సారించి ప్రభుత్వ మరియు ప్రైవేటు కాలేజీలలో ఆర్ట్స్ కోర్సులు ఉండే విధంగా చర్యలు తీసుకోవాలి. కార్పొరేట్ కాలేజీలలో సైన్స్ గ్రూపులతో (జేఈఈ మెయిన్స్, అడ్వాన్స్, నీట్) పాటు ఆర్ట్స్ గ్రూపులు ఉంటేనే కాలేజీలకు అనుమతి ఇవ్వాలని చాలా మంది విద్యావేత్తలు కోరుతున్నారు. ఇటీవలి కాలంలో ఐటీ, ఇంజనీరింగ్ రంగాలతో పాటు హ్యూమానిటీస్, ఆర్ట్స్ కోర్సులకు క్రేజ్ పెరుగుతోంది. సివిల్ సర్వీసెస్, గ్రూప్స్ లాంటి ప్రభుత్వ ఉద్యోగాలకు ఆర్ట్స్ సబ్జెక్టులు పునాదిగా మారడం దీనికి ప్రధాన కారణం. యుపిఎస్సి నిర్వహించే అన్ని పోటీ పరీక్షల సిలబస్‌లో హిస్టరీ, ఎకనామిక్స్, పొలిటికల్ సైన్స్ వంటి ఆర్ట్స్ సబ్జెక్టులదే కీలక పాత్ర, నార్త్ స్టేట్స్ విద్యార్థులు ఆర్ట్స్ కోర్సులు ఎక్కువగా చదువుతున్నారు. యుపిఎస్సి నిర్వహించే అన్ని ప్రభుత్వ ఉద్యోగాల పోటీ పరీక్షలలో వారిదే పై చేయి. దక్షిణాది రాష్ట్రాలలో కూడా ఆర్ట్స్ కోర్సుల పునరుద్ధరణకు కృషిచేస్తే బాగుంటుందని సామాజికవేత్తలు అభిప్రాయపడుతున్నారు.

- విలువలతో కూడిన విద్య కావాలంటున్న తల్లిదండ్రులు..
- చదువుతోపాటు తమ పిల్లల ప్రవర్తనపై దృష్టి సారిస్తున్న తల్లిదండ్రులు..
- ఆర్ట్స్ గ్రూపులు ఉంటేనే కళాశాలకు అనుమతి ఇవ్వాలంటున్న విద్యావేత్తలు..

## రైతు భరోసా కోసం దరఖాస్తు చేసుకోండి

### వ్యవసాయాధికారి గంటా హర్షిత



**తిరుమలగిరి (సాగర్) జూన్ 26 ,(జనంసాక్షి):**
మండలంలో, కొత్తగా పట్టాదారు పాస్ పుస్తకాలు పొందిన రైతులు (15-06-2026 వరకు పాస్ పుస్తకాలు పొందిన ) వారు వెంటనే రైతు భరోసా కోసం దరఖాస్తు చేసుకోవాలని, మండల వ్యవసాయ అధికారి గంట హర్షిత అన్నారు. దీనికోసం రైతులు అప్లికేషన్ ఫారమ్ నింపి, పట్టాదార్ పాస్‌బుక్, ఆధార్ కార్డ్, బ్యాంకు పాస్‌బుక్ జిరాక్స్ లు సంబంధిత వ్యవసాయ విస్తరణ అధికారికి సమర్పించాలన్నారు. ఇప్పటికే రైతు భరోసా పొందుతున్న వారికి మళ్లీ దరఖాస్తు చేయాల్సిన అవసరం లేదు. ఆఖరి తేదీ 05-07-20260వరకు వేచి చూడకుండా త్వరగా దరఖాస్తు చేసుకోవాలని ఆమె రైతులను కోరారు.

## మై హోమ్ ఇండస్ట్రీస్‌లో జాతీయ విద్యుత్ భద్రతా వారం - 2026 ప్రారంభం

**మేళ్లచెరువు జనంసాక్షి**
మై హోమ్ ఇండస్ట్రీస్ ప్రైవేట్ లిమిటెడ్, మేళ్లచెరువు సిమెంట్ వర్క్స్‌లో నేడు "జాతీయ విద్యుత్ భద్రతా వారం - 2026" కార్యక్రమాన్ని యూనిట్ హెడ్ ఎన్. శ్రీనివాసరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా వివిధ శాఖల అధిపతులు మరియు విద్యుత్ శాఖ అధిపతులకు విద్యుత్ భద్రతా కరపత్రాలను పంపిణీ చేశారు. విద్యుత్ ప్రమాదాల నివారణపై అవగాహన కల్పిస్తూ, విద్యుత్ పరికరాల వినియోగంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, వ్యక్తిగత రక్షణ పరికరాల ప్రాముఖ్యతను వివరించారు. ఈ సంవత్సరం థీమ్ నేటి అవగాహన - రేపటి నివారణ"అని తెలిపారు.
విద్యుత్ భద్రత అనేది ప్రతి ఉద్యోగి యొక్క ప్రాథమిక బాధ్యత. ప్రతి శాఖ అధిపతి తమ విభాగంలో భద్రతా నిబంధనలు కఠినంగా అమలు చేయాలి. ఉద్యోగుల సంక్షేమానికి, ప్రమాదరహిత కార్యకలాపాలకు మై హోమ్ ఇండస్ట్రీస్ ఎల్లప్పుడూ ప్రాధాన్యత ఇస్తుంది అని ఎన్. శ్రీనివాసరావు పేర్కొన్నారు.



## మొహర్రం హజ్రత్ ఇమాం హుస్సేన్ త్యాగానికి చిహ్నం

- గుమ్మడవల్లి గ్రామంలో ప్రశాంతంగా ముగిసిన మొహరం వేడుకలు
- ఎస్ఐ అజ్మీరా రమేష్

**కొండమల్లేపల్లి, జూన్ 26 (జనంసాక్షి):**
మొహర్రం త్యాగానికి స్ఫూర్తికి ప్రతీక అని విశ్వాసం నమ్మకం కోసం అత్యంత గొప్ప మానవతా హృదయం కలిగిన ముహమ్మద్ ప్రవక్త గారి మనవడు హజరత్ ఇమామ్ హుస్సేన్ చేసిన బలిదానాన్ని గుర్తు చేసుకోవటమే మొహర్రం అని ఎస్ఐ అజ్మీరా రమేష్ అన్నారు. గురువారం కొండమల్లేపల్లి మండల పరిధిలోని గుమ్మడవల్లి గ్రామంలో పెద్దశరిగత్ వేడుకలకు హాజరై హజ్రత్ లాల్ సవార్ ను దర్శించుకొని శాంతి భద్రతలకు విఘాతం కలగకుండా పటిష్ట పోలీసు బందోబస్తును ఏర్పాటు చేశారు. అనంతరం మొహరం వేడుకలను ఉద్దేశించి ఎస్ఐ మాట్లాడుతూ మానవ జాతిలో త్యాగం ఎంతో గొప్పదని మంచితనం, త్యాగాన్ని గుర్తు చేసుకోవటమే ఈ వేడుకకు నిజమైన అర్థమని అన్నారు. కర్బలా మైదానంలో హజ్రత్ ఇమామ్ హుస్సేన్ త్యాగానికి ప్రపంచం మొత్తం కన్నీళ్ళతో హజ్రత్ ఇమామ్ హుస్సేన్ ను తలుచుకుంటారని అన్నారు. మొహర్రం అనేది కేవలం ఒక పండుగ రోజు కాదు అది 14 శతాబ్దాల క్రితం ప్రజాస్వామ్యం శాంతి మానవ హక్కుల కోసం జరిగిన చారిత్రాత్మక పోరాటం. మహ్మద్ ప్రవక్త గారి మరణం అనంతరం ఖలీఫాలుగా వచ్చిన వారు మంచి పరిపాలన అందించినప్పటికీ ఆ తర్వాత వచ్చిన యజీద్ అనే రాక్షస చక్రవర్తి తనను తాను ఖలీఫా రాజుగా ప్రకటించుకుని క్రూరమైన పాలన సాగించాడు. అతని రాక్షసత్వాన్ని ఎదిరించి ప్రజల తరపున ప్రవక్త గారి మనవడైన హజరత్ ఇమామ్



హుసేన్ పోరాటం చేశారు. శాంతి కోసం హజ్రత్ ఇమామ్ హుసేన్ చేసిన ప్రతిపాదనలను తిరస్కరించిన యజీద్ ఆయనపై యుద్ధం ప్రకటించి ప్రజల్లో అశాంతిని సృష్టించాడు. ప్రజా వ్యతిరేక నిర్ణయాలు తీసుకున్న యజీద్ పై ఇమామ్ హుస్సేన్ ప్రపంచ శాంతి కోసం విరోచితంగా పోరాడి అమరులయ్యా రన్నారు. ఇమామ్ హుస్సేన్ జ్ఞాపకార్థమే మొహర్రం వేడుకలు అన్నారు. గత పదిరోజుల నుండి పోలీసుల ఆదేశాలు పాటిస్తూ మొహర్రం వేడుకలు ప్రశాంతంగా జరగడంలో సహకరించిన మొహర్రం నిర్వాహకు లకు, గ్రామ ప్రజానీకానికి కృతజ్ఞతలు తెలిపారు. భవిష్యత్తులో కూడా అన్ని పండుగలు కులమతాలకు అతీతంగా సంతోషంగా జరుపుకోవాలని సూచించారు. వారివెంట కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు కాసర్ల వెంకటేశ్వర్లు, సర్పంచ్ ఆదిరాల రమేష్ కుమార్, ఉపసర్పంచ్ బచ్చనబోయిన శ్రీనివాస్ యాదవ్, మాజీ సర్పంచులు పంగ మల్లయ్య, బోడ యాదయ్య, ఆదిరాల రాము, ముజావర్లు షేక్ బంది మహబూబ్, షేక్ లాల్ మహమ్మద్, షేక్ సవార్ లాల్ మహమ్మద్, షేక్ బడే చాంద్ పాషా, ఖాజా మొహినూద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

## కేజీబీవీ పాఠశాలను సందర్శించిన స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు

**యాదాద్రి, కరస్పాండెంట్ జూన్ 26 (జనంసాక్షి)**
భువనగిరి పట్టణంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంను జిల్లా అదనపు కలెక్టర్ భాస్కరరావు సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన పాఠశాలలో విద్యార్థినులకు అందుతున్న విద్య, వసతి, పారిశుద్ధ్య నిర్వహణ, తాగునీటి సౌకర్యం, భోజన నాణ్యత, మరుగుదొడ్ల నిర్వహణ తదితర అంశాలను పరిశీలించారు. విద్యార్థినులతో మాట్లాడి వారి విద్యాభ్యాసం, ఆరోగ్యం, ఇతర అవసరాల గురించి అడిగి తెలుసుకున్నారు. పాఠశాల ఆవరణ పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని, విద్యార్థినులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని మౌలిక సదుపాయాలు అందుబాటులో ఉండేలా చూడాలని సంబంధిత అధికారులకు సూచించారు. ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలను విద్యార్థినులు సద్వినియోగం చేసుకుని విద్యలో రాణించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.





## గ్రామ సమస్యలపై ఎమ్మెల్యేకు వినతి

### ఉప సర్పంచ్ కన్నెదారి రమేష్

**బూర్గంపహాడ్ జోన్ 26 (జనంసాక్షి)**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, బూర్గంపహాడ్ మండలం పారిశ్రామిక వాడ సారపాక గ్రామంలో ఉన్న సమస్యలను పరిష్కారానికి కృషి చేయాలని పినపాక నియోజకవర్గ శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లును మర్యాదపూర్వకంగా మణుగూరు పార్టీ కార్యాలయంలో ఉపసర్పంచ్ కన్నెదారి రమేష్ కలిసి వినతి పత్రం అందజేశారు.ప్రధానంగా ఉన్న సమస్య సారపాక సెంటర్ దుర్గా హోటల్ నుండి ముత్యాలమ్మ ఆలయం వరకు గుంతలు పడ్డ రోడ్డుకు మరమ్మత్తులు చేయాలని, ప్రతి వీధిలో డ్రైనేజీలు నిర్మించాలని, మిగిలి ఉన్న సిసి రోడ్లు త్వరగా పూర్తి చేసేలా సహకరించాలని, ప్రతి నిరుపేదకు ఇందిరమ్మ ఇల్లు అందేలా చూడాలని, సీజనల్ వ్యాధులు ప్రభావం కాకుండా అధికారులు పాలకవర్గానికి సహకరించాలని, సారపాక లో ఉన్న కీలక సమస్యలు తక్షణమే పరిష్కరించేలా కృషి చేయాలని ఎమ్మెల్యే కు అందజే??సిన వినతి పత్రంలో పేర్కొన్నారు. వెంటనే?? స్పందించిన ఎమ్మెల్యే పాయం త్వరలోనే పూర్తిస్థాయిలో సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంపంచ్ కన్నదారి రమేష్ తో పాటు కాంగ్రెస్ సీనియర్ నాయకులు రత్నారెడ్డి, టిడిపి నాయకులు కాకర్ల సత్యనారాయణ, మానవ సుబ్బారావు పాల్గొన్నారు.

# నేటి నుంచి రామాలయంలో అభివృద్ధి పనుల ప్రారంభం

## నేటి నుంచి అధికారికంగా పనులను ప్రారంభించనున్న కాంట్రాక్టర్

**భద్రాచలం జూన్ 26 (జనంసాక్షి)**
భద్రాచలంలోని శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయాభివృద్ధి పనులకు ఎట్టకేలకు తొలి అడుగు పడింది. నేటి నుంచి రూ.200 కోట్లతో చేపట్టే రామాలయ తొలి విడత అభివృద్ధి పనులకు అధికారికంగా శ్రీకారం చుట్టనున్నారు. ఏప్రిల్ లో నిధులు విడుదలైనప్పటికీ టెండర్ల ప్రక్రియ ఆలస్యం కావడంతో పనులు ఇప్పటి వరకు మొదలు పెట్టలేదు. రామాలయంలో ఉప ఆలయాలకు జీర్ణోద్దరణ ఏప్రిల్ 26నే పూర్తి చేసారు. అనంతరం టెండర్లను మే నెలలో తొలి విడతలో పిలిచినప్పటికీ కాంట్రాక్టర్లు ముందుకు రాలేదు. దీంతో రెండోసారి జూన్ నెల మొదటి వారంలో టెండర్లు పిలువగా కేవలం ఒకే ఒక టెండరు దాఖలైంది. దానిని రాష్ట్ర దేవాదాయ శాఖ ఇంజనీరింగు అధికారులు ఇటీవల ఖారురు చేసి కాంట్రాక్టు సంస్థతో ప్రభుత్వం ఒప్పందం చేసుకుంది. ఈ క్రమంలో శనివారం నుంచి అధికారికంగా నిర్మాణ పనులను ప్రారంభించేందుకు శుక్రవారం రామాలయంలో అభివృద్ధి పనులు చేపట్టవలసిన ప్రాంతంను క్షేత్రస్థాయి పరిశీలన చేసారు. రామాలయంకు చేరుకున్న ఆర్.అండ్.బి. డీఈ సత్యానంద్, క్షేత్ర కన్సల్టెన్సీ సంస్థ ప్రతినిధులు, ఆలయాభివృద్ధి పనుల కాంట్రాక్టు దక్కించుకున్న వై.రామకృష్ణారెడ్డిలు తమ సాంకేతిక బృందంతో ప్రభుత్వం అందజేసిన రామాలయ మాస్టర్ ప్లాన్ ఆధారంగా పరిశీలన నిర్వహించారు. రామాలయ



ప్రవేశ మార్గంలో ప్రభుత్వం సేకరించిన భూమితో పాటు రామాలయంలోని చిత్రకూట మండపం, భద్రుని కోవెల, లక్ష్మీతాయారు ఆలయం, నిత్యకల్యాణ మండప ప్రాంతం, ఉప ఆలయాలను పరిశీలించారు. ముఖ్యంగా చిత్రకూట మండప ప్రాంతంలో చేపట్టవలసిన నిర్మాణ పనులను నిశితంగా పరిశీలించారు. రూ.200 కోట్లతో చేపట్టవలసిన అభివృద్ధి పనులకు సంబంధించిన సాంకేతిక అంశాలను కాంట్రాక్టు సంస్థ ప్రతినిధులు పరిశీలించారు. పరిశీలన అనంతరం అధికారులు మాట్లాడుతూ నిర్మాణ పనులు చేపట్టేందుకు ఏర్పాట్లు పూర్తయ్యాయని, అభివృద్ధి పనులను శనివారం నుంచి అదికారికంగా ప్రారంభిస్తున్నామని వెల్లడించారు. ఈ పనుల ద్వారా ఆలయానికి వచ్చే భక్తులకు మరింత మెరుగైన సౌకర్యాలు కల్పించడంతో పాటు క్షేత్ర అభివృద్ధికి దోహదపడుతుందని పేర్కొన్నారు. క్షేత్రస్థాయి పరిశీలన అధికారులు దేవస్థానం ఈవో కార్యాలయంలో రామాలయ అభివృద్ధి పనులను ప్రణాళిక బద్దంగా చేపట్టేందుకు తీసుకోవాల్సిన చర్యలపై అంశాల వారీగా చర్చించారు. అనంతరం వారు రామాలయంలో శ్రీ సీతారామ చంద్రస్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం ఈవో కె.దామోదర్‌రావు, ఈఈ రవీంద్రనాథ్, ఏఈవోలు భవానీ రామకృష్ణారావు, శ్రావణ్ కుమార్, పర్యవేక్షకులు లింగాల సాయిబాబా, శ్రీనివాసరెడ్డితో పాటు వైదిక బృందం పాల్గొన్నారు.

## రిటైర్డ్ ఆర్మీ జవాన్ పై దాడి చేసిన ఇద్దరు వ్యక్తులపై కేసు నమోదు



**ఖమ్మం, (జనంసాక్షి) :**
ఖమ్మం నగరంలోని బుర్హాన్ పురం ప్రాంతంలో రిటైర్డ్ ఆర్మీ జవాన్ పై ఇద్దరు వ్యక్తులు దాడి చేసిన ఘటనలో ఖమ్మం టూ టౌన్ పోలీసులు శుక్రవారం కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఇండియన్ ఆర్మీలో పనిచేసే పదవి విరమణ పొందిన పెగళ్లపాటి సత్యనారాయణ రావు 2022వ సంవత్సరంలో అదే ప్రాంతంలో నివాసం ఉంటున్న రియల్టర్ అవిరేని జానకి రామయ్యకు స్థలం డెవలప్మెంట్ అగ్రిమెంట్ చేసుకున్నారని, అందుకు నగదు గాని, భవన నిర్మాణ అనంతరం తనకు రావాల్సిన వాటా గాని ఇవ్వకుండా ఇబ్బందులకు గురి చేస్తున్నాడని బాధితుడు సత్యనారాయణ పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నాడు. ఈనెల 23వ తేదీన తన స్థలం వద్దకు వెళ్లగా ఇక్కడికి ఎందుకు వచ్చావు అంటూ అతడిని అపార్ట్మెంట్ లోపలికి తీసుకువెళ్లి అవిలేని జానకి రామయ్య, అతని కుమారుడు వరప్రసాద్ మరికొందరు కలిసి సత్యనారాయణ ను కర్రలు, రాడ్లు, రాళ్లతో దాడి చేశారని, దీంతో అతనికి గాయాలు అయినట్లు పోలీసులకు ఫిర్యాదు చేశాడు ఈ ఘటనపై ఖమ్మం పోలీసులు క్రైమ్ నెంబర్ 361/26 బి ఎన్ ఎస్ లోని పలు సెక్షన్ల కింద అవిరేని జానకి రామయ్య, వరప్రసాద్ లపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. అయితే గతంలోనూ జానకి రామయ్య పై ఇదే వ్యవహారంలో టూ టౌన్ పోలీసు కేసు నమోదు చేసి చార్జ్ షీట్ దాఖలు చేశారు. ఈ వ్యవహారంలో జిల్లా పోలీసు అధికారుల సైతం పూర్తిస్థాయిలో విచారణ సాగించి నిజా నిజాలు వెలుగు తీసే ప్రయత్నంలో ఉన్నట్లు తెలుస్తోంది.

# పద్ధతి మార్చుకోండి..

- ○ చట్టపరంగా కఠిన చర్యలు తప్పవు..
- ○ రౌడీషీటర్లకు డీఎస్పి అరుణ్ కుమార్ కౌన్సిలింగ్..

**భద్రాచలం జూన్ 26 (జనంసాక్షి)**
భద్రాచలం పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలోని రౌడీషీటర్లకు డి.ఎస్.పి అరుణ్ కుమార్ శుక్రవారం పట్టణ పోలీస్ స్టేషన్లో కౌన్సిలింగ్ నిర్వహించారు. స్థానిక సీఐ నాగరాజు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ సమావేశంలో డి.ఎస్.పి రౌడీషీటర్ల ప్రవర్తన, వారి ప్రస్తుత జీవన విధానంపై ఆరా తీశారు. ఎవరెవరు ఏ ఏ కేసులలో ఉన్నారో క్షుణ్ణంగా అడిగి తెలుసుకున్నారు. ప్రస్తుత రౌడీషీటర్ల యొక్క జీవనశైలిని వారినే అడిగి తెలుసుకున్నారు. ఈ క్రమంలో ఆయన మాట్లాడుతూ పట్టణంలో శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే సహించేది లేదని, చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. పాత నేర ప్రవృత్తిని, నేరాలను విడనాడి, సమాజంలో బాధ్యతాయుతమైన పౌరులుగా జీవించాలని హితవు పలికారు. నిరంతరం పోలీసుల నిఘా ఉంటుందని, ప్రతి ఒక్కరూ తమ ప్రవర్తనను మార్చుకోవాలని సూచించారు. తమ ప్రవర్తన మార్చుకుని పట్టణంలో ఎలాంటి అలజడి సృష్టించకుండా, శాంతిభద్రతలకు విఘాతం కలిగించకుండా ఉన్న వారిని రౌడీషీటర్ల జాబితా నుండి తొలగించేందుకు కృషి చేస్తామని, లేనియెడల చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పట్టణ ఎస్ఐ లు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



# జిల్లాలో సమస్యలు ఫుల్- పనులు నిల్..

- ○ ముగ్గురు మంత్రులున్నా సమస్యలపై పట్టింపు లేదు..
- ○ రావులపల్లి రాంప్రసాద్..

**భద్రాచలం జూన్ 26 (జనంసాక్షి)**
ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ముగ్గురు మంత్రులున్నా జిల్లాలో సమస్యలు ఫుల్- పనులు నిల్ అనే చందాన ప్రజా సమస్యలను ఎవరు పట్టించుకోవడం లేదని బీఆర్ఎస్ నియోజకవర్గ ఇన్‌చార్జి రావులపల్లి రాంప్రసాద్ అన్నారు.



భద్రాచలంలో శుక్రవారం జరిగిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పంచాయతీ ఎన్నికల అనంతరం ఏజెన్సీ ప్రాంతంలోని గ్రామపంచాయతీలకు కార్మికుల వేతనాలు, వాహనాల ఇంధన ఖర్చులకు అవసరమైన నిధులు విడుదల కాలేదని ఆరోపించారు. భద్రాచలం ప్రాంతంలో ఇసుక ర్యాంపుల నిర్వహణలో అక్రమాలు జరుగుతున్నాయని, రైజింగ్ కాంట్రాక్టర్ల దోపిడీని ప్రభుత్వం అరికట్టడంలో విఫలమైందని విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన ఆరు గ్యారెంటీల్లో ఉచిత బస్సు ప్రయాణం మినహా మిగిలిన హామీలు అమలు కాలేదని, ప్రజా సమస్యల పరిష్కారమే బీఆర్ఎస్ లక్ష్యమని అన్నారు. మాజీ ముఖ్యమంత్రి కే. చంద్రశేఖర్ రావు హయాంలో ప్రకటించిన సంక్షేమ పథకాలను మళ్లీ అమలు చేయడానికి పార్టీ కృషి చేస్తుందని, సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని గ్రామ స్థాయి నుంచి డివిజన్ స్థాయి వరకు విస్తృతంగా నిర్వహిస్తామని తెలిపారు. ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణ కార్యక్రమంలో భాగంగా బూత్ లెవల్ ఏజెంట్లందరూ అప్రమత్తంగా ఉండి బీఆర్ఎస్ ఓట్లు గల్లంతు కాకుండా పర్యవేక్షించాలని, కార్యకర్తలందరూ బీఎల్ఏలకు సహకరించాలని కోరారు. గ్రామ కమిటీలను ఏర్పాటు చేసి ఓటరు జాబితా పరిశీలనతో పాటు స్థానిక ప్రజా సమస్యలను గుర్తించి వాటి పరిష్కారం కోసం కృషి చేస్తామని చెప్పారు. ఈ సమావేశంలో నియోజకవర్గ నాయకులు మానె రామకృష్ణ, రావులపల్లి పృధ్వి, ప్రబోద్ కుమార్, ఆకోజు సునీల్ కుమార్, పూర్ణచంద్ర రావు, ప్రదీప్, శివ, బాబీ, బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## సీసీ రోడ్డు నిర్మాణ పనులకు
# సర్పంచ్ శంకుస్థాపన

**బూర్గంపహాడ్ జూన్ 26 (జనంసాక్షి)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, బూర్గంపహాడ్ మండల పరిధిలోని సారపాక బసప్పక్యాంపులో ఎన్నో ఏళ్లుగా రహదారి లేకపోవడంతో వార్డు సభ్యులు బాలి కనకరత్నం చొరవతో సీసీ రోడ్డు మంజూరైంది. ఈ సీసీ రోడ్డు నిర్మాణ పనులను శుక్రవారం సర్పంచ్ గుగులోత్ కిషోర్ శివరాం నాయక్ శంకుస్థాపన చేసి ప్రారంభించారు. గ్రామంలో రహదారులు, డ్రైనేజీలు నిర్మాణం చేపట్టడానికి ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు సహకారం అందిస్తున్నారని దీంతో ఈ అభివృద్ధి పనులు చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ కన్నెదారి రమేష్, వార్డు సభ్యురాలు కనకరత్నం, మాజీ ఎంపీటీసీ బాలి శ్రీహరి, రత్నారెడ్డి, 13, 17, 4 వార్డుసభ్యులు పోతిరెడ్డి నవ్య అశోక్, వారాల రామకృష్ణ, పిల్లి గౌరి, బసప్ప రమేష్, అరుణ్ ప్రసాద్, లాల్మహ్మద్, రాము, దారం వెంకట్రామిరెడ్డి, సయ్యద్ జహంగీర్, ఖాన్, శివ, ఉస్మాన్, డొంకన లకుమాదేవి, సుజాత, ప్రియాంక, సత్యవతి, నాగలక్ష్మి, ఫాతిమా తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా ప్రభుత్వానికి ధన్యవాదాలు

**ఖమ్మం కార్పొరేషన్, జూన్ 26 (జనంసాక్షి)**

విజయోత్సవ సభ ఖమ్మం జిల్లా ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఖమ్మం లో ఘనంగా నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ కె. సురేందర్ రెడ్డి, అధ్యక్షులు డాక్టర్ ఎన్. గోపి హాజరయ్యారు. అధ్యాపకులు రాష్ట్ర నాయకులను ఎన్టీఆర్ సర్కిల్ నుండి ర్యాలీగా ఘనంగా స్వాగతం పలుకుతూ కోలాటం డప్పులతో ఆహ్వానించారు. తెలంగాణ ప్రభుత్వం ఇటీవల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో లెక్చరర్ గా పనిచేసిన సర్వీస్ లో 50% కెరియర్ అడ్వాన్స్ స్కీం లో కలిపే జీవో నెంబర్ 21 సాధించటం జరిగింది. ఇది డిగ్రీ కళాశాల అధ్యాపకుల చిరకాల స్వప్నం. 20 సంవత్సరాలుగా పెండింగ్ లో ఉన్న ఈ జీవో సాధనలో అలుపెరుగని కృషిచేసి తెలంగాణ ప్రభుత్వ సహకారంతో, కళాశాల ఉన్నత విద్య అధికారుల సమన్వయంతో సాధించటం జరిగింది. దీనికి సహకరించిన తెలంగాణ ముఖ్యమంత్రికి, తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కి, జిల్లాకు చెందిన మంత్రులు తుమ్మల నాగేశ్వర రావు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కి కళాశాల విద్య కమిషనర్ శ్రీమతి దేవసేనకు కు డాక్టర్ సురేందర్ రెడ్డి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. తెలంగాణలో ప్రభుత్వ డిగ్రీ




కళాశాలలో అడ్మిషన్ ల పెంచుటలో నిరంతర కృషి చేసిన అధ్యాపకులను అభినందిస్తూ, ఇది రాష్ట్ర ప్రభుత్వ విజయమని, విద్యాశాఖను పర్యవేక్షిస్తున్న ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డి ఆలోచనలకు, ఆశయాల అమలుకు కళాశాల అధ్యాపకుల సంఘం ఎల్లప్పుడూ ముందు ఉంటామని తెలియ చేశారు. కళాశాల అధ్యాపకుల సమస్యల పరిష్కారానికి ప్రాథమిక సభ్యులకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని ఈ సందర్భంగా వివరించారు. అనంతరం డాక్టర్ సురేందర్ ని, డాక్టర్ గోపి ని అధ్యాపకులు ఘనంగా సన్మానించడం జరిగింది, ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ బెల్లి యాదయ్య, డాక్టర్ సుంకరి రాజారం, డాక్టర్ చిన్న, డాక్టర్ శాంత్ కుమార్, డాక్టర్ మాధవరావు, డాక్టర్ రామకృష్ణ రెడ్డి, రవికుమార్ కిరణ్ కుమార్, సూరంపల్లి రాంబాబు, డాక్టర్ కిరణ్ కుమార్, డాక్టర్ పి.విజయ్ కుమార్, డాక్టర్ బి. శ్రీనివాస్, ఉమ్మడి ఖమ్మం జిల్లా కార్యవర్గ సభ్యులు ప్రాథమిక సభ్యులు వివిధ జిల్లాల నుండి అతిధులుగా జిల్లా కార్యవర్గ సభ్యులు తదితరులు హాజరయ్యారు.

# మూడు రోజుల పాటు పార్టీ రాజకీయ శిక్షణా తరగతులు

**ఖమ్మం కార్పొరేషన్, జూన్ 26 (జనంసాక్షి)**

ప్రపంచ ప్రజల శాంతి, ప్రజాస్వామ్యం, దేశాల సార్వభౌమత్వానికి సామ్రాజ్యవాద శక్తులే నేడు అతిపెద్ద ప్రమాదంగా మారాయని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు అన్నారు. ఖమ్మం నియోజకవర్గ కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించిన రాజకీయ శిక్షణ తరగతులను పార్టీ సీనియర్ నాయకులు వజేనేపల్లి శ్రీనివాసరావు పార్టీ పతాకాన్ని ఆవిష్కరించి ప్రారంభించారు. ఖమ్మం మంచికంటి పంక్షన్ హాల్ లో ఈరోజు నుంచి మూడు రోజుల పాటు జరగబోయే రాజకీయ శిక్షణా తరగతులు శుక్రవారం ప్రారంభం అయ్యాయి. ఈ క్లాస్ లకు పార్టీ జిల్లా కమిటీ సభ్యులు ఎస్ నవీన్ రెడ్డి ప్రిన్సిపాల్ గా వ్యవహరించారు. ఫస్ట్ రోజు రాజకీయ శిక్షణా తరగతుల్లో నున్నా నాగేశ్వరరావు మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా పెట్టుబడిదారీ వ్యవస్థ తీవ్ర సంక్షోభాన్ని ఎదుర్కొంటోందని, దాని నుంచి బయటపడేందుకు అమెరికా నేతృత్వంలోని సామ్రాజ్యవాద దేశాలు యుద్ధాలు, ఆర్థిక ఆంక్షలు, ఇతర దేశాల అంతర్గత వ్యవహారాల్లో జోక్యాన్ని పెంచుతున్నాయని అన్నారు. ఈ పరిణామాలు ప్రపంచ శాంతికి తీవ్ర ముప్పుగా మారాయని పేర్కొన్నారు. భారతదేశంలో కేంద్ర ప్రభుత్వం కార్పొరేట్ అనుకూల విధానాలను అమలు చేస్తూ ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరిస్తోందని, కార్మిక చట్టాలను బలహీనపరుస్తోందని, వ్యవసాయ రంగాన్ని కార్పొరేట్ సంస్థలకు అప్పగించే చర్యలు చేపడుతోందని విమర్శించారు. దీనివల్ల కార్మికులు, రైతులు, వ్యవసాయ కార్మికులు, యువత, మహిళలపై ఆర్థిక భారం పెరుగుతోందన్నారు. ప్రజల అసలు సమస్యల నుంచి దృష్టి మళ్లించేందుకు మతోన్మాదం, కులవివక్ష, ద్వేష రాజకీయాలను ప్రోత్సహిస్తున్నారని, రాజ్యాంగ విలువలు, లౌకికవాదం, ప్రజాస్వామ్య హక్కులపై దాడులు పెరుగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ పరిస్థితుల్లో పార్టీ కార్యకర్తలు రాజకీయంగా, సైద్ధాంతికంగా మరింత చైతన్యవంతులు కావాలని పిలుపునిచ్చారు. జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బొంతు రాంబాబు మాట్లాడుతూ మార్క్సిజం?లెనినిజం సిద్ధాంతాల అధ్యయనం ప్రతి పార్టీ కార్యకర్తకు అవసరమన్నారు. అంతర్జాతీయ, జాతీయ, రాష్ట్ర రాజకీయ పరిణామాలను శాస్త్రీయ దృక్పథంతో విశ్లేషిస్తూ ప్రజా సమస్యలపై ఉద్యమాలను నిర్మించే సామర్థ్యాన్ని పెంపొందించుకోవాలని సూచించారు. పార్టీ నిర్మాణం, ప్రజా సంఘాల బలోపేతం, కార్మిక?రైతు ఐక్యత సాధనలో ప్రతి కార్యకర్త బాధ్యతాయుతంగా పనిచేయాలని కోరారు. కార్యక్రమంలో ఖమ్మం డివిజన్ కార్యదర్శి వై. విక్రమ్, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు యర్రా శ్రీనువాసురావు, జిల్లా కమిటీ సభ్యులు బండారు రమేష్, షేక్ మీరాసాహెబ్, ఎం.ఏ. జబ్బార్, దొంగల తిరుపతిరావు, మండల కార్యదర్శులు బత్తిని ఉపేందర్, బొడపట్ల సుదర్శన్, షేక్ నాగులు మీరా, నాయకులు పత్తిపాక నాగసులోచనతో పాటు ఖమ్మం నియోజకవర్గానికి చెందిన పార్టీ నాయకులు, మండల కమిటీ సభ్యులు, శాఖ కార్యదర్శులు పాల్గొన్నారు.




# నేడు భద్రాచలంలో బీఆర్ఎస్ నియోజకవర్గ సమావేశం

○ఎంపీ, మాజీ మంత్రి, మాజీ ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలు హాజరు



**భద్రాచలం జూన్ 26 (జనంసాక్షి) :** భద్రాచలంలో నేడు బీఆర్ఎస్ నియోజకవర్గ పార్టీ నాయకులు, కార్యకర్తల విస్తృతస్థాయి సమావేశం జరగనుంది. ఈ సమావేశంకు రాజ్యసభ ఎంపీ వద్దిరాజు రవిచంద్ర, ఎమ్మెల్సీలు తక్కెళ్లపల్లి రవీంద్ర, తాతా మధుతో పాటు మాజీ మంత్రి పువ్వాడ అజయ్, పినపాక మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావులు హాజరు కానున్నారు. యటపాకలోని అక్షయ ఫంక్షన్ హాల్లో సమావేశం నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ సమావేశంకు భద్రాచలం, చర్ల, దుమ్ముగూడెంతో పాటు ఇతర మండలాలకు చెందిన నాయకులు, కార్యకర్తలు హాజరు కానున్నారు. అత్యంత ప్రాధాన్యత కలిగిన ఈ సమావేశంకు నాయకులు, కార్యకర్తలంతా సకాలంలో హాజరు కావాలని బీఆర్ఎస్ నియోజకవర్గ నాయకులు రావులపల్లిరాంప్రసాద్, మానె రామకృష్ణలు తెలిపారు.

# మంత్రి తుమ్మలకు భద్రాచలం బార్ అసోసియేషన్ వినతి

**భద్రాచలం జూన్ 26 (జనంసాక్షి)**



తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ను గండుగులపల్లి స్వగృహంలో భద్రాచలం బార్ అసోసియేషన్ అధ్యక్షులు కొడాలి శ్రీనివాస్, ఉపాధ్యక్షులు సున్నం రమేష్, సభ్యులు కుంచాల రవి, రమేష్, కోరస నరేష్ లు మర్యాదపూర్వకంగా కలిసి వినతి పత్రం అందజేశారు. జి.ఓ. ఎం.ఎస్. నెం. 70ను రద్దు చేసి, భద్రాచలం డివిజన్ ఏజెన్సీ ప్రాంతంలో మొబైల్ కోర్టు వ్యవస్థను తక్షణమే పునరుద్ధరించాలని మంత్రిని కోరారు. ప్రభుత్వం గతంలో జి.ఓ. ఎం.ఎస్. నెం. 406 ద్వారా ఏజెన్సీ మండలాల ప్రజలకు సత్వర, సులభ న్యాయం అందించాలనే లక్ష్యంతో మొబైల్ కోర్టు వ్యవస్థను ప్రవేశపెట్టిందని, ఈ విధానం వల్ల ఏజెన్సీ ప్రాంతంలోని సివిల్ కేసులు వేగంగా పరిష్కారమై మారుమూల గిరిజన ప్రాంత ప్రజలకు న్యాయం అందుబాటులోకి వచ్చిందని వివరించారు. అలాగే, మొబైల్ కోర్టు ఏర్పాటుకు ముందు దాదాపు 30 సంవత్సరాల పాటు ఆర్డీఓలు తమ పరిపాలనా బాధ్యతలతో పాటు న్యాయపరమైన బాధ్యతలను కూడా నిర్వహించాల్సి రావడంతో, ఏజెన్సీ కోర్టుల నిర్వహణ సమర్థవంతంగా సాగడం కష్టసాధ్యమైందని తెలిపారు. ఈ పరిస్థితులను పరిగణనలోకి తీసుకున్న ప్రభుత్వం జి.ఓ. ఎం.ఎస్. నెం. 406 జారీ చేసి మొబైల్ కోర్టు వ్యవస్థను అమలు చేసిందని మంత్రికి వివరించారు. జి.ఓ. నెం. 70 కారణంగా మొబైల్ కోర్టు వ్యవస్థ నిలిచిపోవడంతో ఏజెన్సీ ప్రాంత ప్రజలు మళ్లీ న్యాయ సేవల కోసం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొంటూ, ప్రజా ప్రయోజనాల దృష్ట్యా ఆ జి.ఓ.ను రద్దు చేసి, మొబైల్ కోర్టు వ్యవస్థను వెంటనే పునరుద్ధరించాలని మంత్రికి అందజేసిన వినతి పత్రంలో పేర్కొన్నారు.